తెలుగు జాతీయ దినపత్రిక
తెలంగాణ
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి:02 సంచిక :211 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 14 గురువారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



## బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజ్‌లో ఉంటుంది

### సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్

**లక్నో, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

బుల్డోజర్ ఇప్పుడు గ్యారేజ్‌లో ఉంటుందని ఉత్తరప్రదేశ్‌కు చెందిన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ అన్నారు. 'బుల్డోజర్ న్యాయం'పై సుప్రీంకోర్టు తీర్పును ఆయన స్వాగతించారు. ఇకపై పేదల ఇళ్లను కూల్చివేయలేరంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. నవంబర్ 20న ఉప ఎన్నికలు జరగనున్న కాన్పూర్‌లోని సిసామావు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ర్యాలీలో అఖిలేష్ యాదవ్ మాట్లాడారు. 'సుప్రీంకోర్టు ఏం చెప్పిందో మీకు తెలిసి ఉండాలి. ఈ ప్రభుత్వానికి ప్రతీకగా మారిన బుల్డోజర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యానించింది. ఈ తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు' అని అన్నారు. కాగా, ఇళ్లు కూలగొట్టే వారి నుంచి ఏమి ఆశించాలి? అని అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. 'ఇప్పుడు వారి బుల్డోజర్ గ్యారేజ్‌లో ఉంటుంది. పేదల ఇల్లు ధ్వంసం చేయలేరు' అని అన్నారు. సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్న కవి ప్రదీప్ పంక్తులను కూడా అఖిలేష్ యాదవ్ ప్రస్తావించారు. 'ప్రతి ఒక్కరూ ఇంటి కోసం కలలు కంటారు. ఆ ఇంటి కల నెరవేర్చుకోవాలని ప్రతి వ్యక్తి కోరుకుంటాడు' అని అన్నారు. సీఎం యోగి ప్రభుత్వంపై ఇంతకంటే బలమైన విమర్శలు ఉండబోవని మండిపడ్డారు.

## వికారాబాద్ ఘటనపై
# ప్రభుత్వం సీరియస్





- కుట్రలు చేసిన బిఆర్‌ఎస్‌ను వదిలేది లేదు
- ఎవరున్నా కఠినంగా శిక్షించి తీరుతాం
- దాడులతో రాష్ట్రాన్ని అప్రతిష్ట చేసే యత్నం
- దాడిని కెసిఆర్ ఎందుకు ఖండించడం లేదు
- దాడులు చేస్తే మిన్నకుంటామనుకుంటే మూర్ఖత్వమే
- రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బిఆర్‌ఎస్‌కు ఇష్టం లేదు
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమాలు రావాల్సిందే
- వేర్వేరుగా ఘాటుగా హెచ్చరించిన భట్టి,కోమటిరెడ్డి, పొంగులేటి




**హైదరాబాద్,నవంబర్13తెలుగు వెలుగు:**

వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా, పట్నంకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసింది. బిఆర్‌ఎస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రులు హెచ్చరించారు. ఇప్పటికే ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘాటు హెచ్చరికలు చేశారు. తాజాగా డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, పొంగులేటిలు ఘాటుగా స్పందించారు. వేర్వేరుగా మాట్లాడుతూ బిఆర్‌ఎస్ కుట్రలను ఛేదిస్తామని అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేయించింది బీఆర్‌ఎస్సేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. కలెక్టర్‌పై దాడిని బీఆర్‌ఎస్ ఎందుకు ఖండించలేదని, పదేండ్లుగా సీఎంగా పనిచేసిన కేసీఆర్ దీనిపై మాట్లాడరేంటని భట్టి నిలదీశారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్‌ఎస్‌కు ఇష్టం లేదని చెప్పారు. దాడి చేస్తే ఊరుకుంటామని అనుకుంటే మూర్ఖత్వమే అని అన్నారు. ఎవ్వరున్నా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

వివరాలు 2లో

## ఇక ప్రాంతీయ భాషల్లోనూ
# వైద్యవిద్య



### దేశీయంగా మరో 75వేల మెడికల్ సీట్ల పెంపు
### పేదలకు ఆరోగ్యం చేరువ చేయాలన్న లక్ష్యం
### దర్భంగా ఎయిమ్స్ శంకుస్థాపనలో ప్రధాని మోడీ

**పాట్నా,నవంబర్13తెలుగు వెలుగు:**

త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటు లోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రయత్నాలు ప్రారంభించామని అన్నారు. దేశీయ భాషల్లో వైద్యవిద్య వల్ల సామాన్యులకు అందుబాటులోకి రావడమే గాకుండా, వైద్య సేవల్లో నాణ్యత పెరుగుతుందని అన్నారు.

వివరాలు 2లో

## కేసీఆర్ ఫార్మాసిటీపై ముందు చూపుతో
# వ్యవహరించారు
### నివాసాలు లేని చోట డిజైన్ చేశారు

### హైదరాబాద్‌లోనే 40శాతం భారత దేశంలో బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి
### బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,నవంబర్ 13 తెలుగు వెలుగు:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫార్మా సిటీ ఏర్పాటు విషయంలో ఎంతో ముందు చూపుతో వ్యవహరించారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ముచ్చర్లలో ఫార్మా పార్క్ పెట్టి అక్కడ నివాసాలు రాకుండా, 50 ఏళ్ల పాటు ఎలాంటి సమస్య లేకుండా ఫార్మా సిటీని డిజైన్ చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఫార్మా స్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగంలో మన హైదరాబాద్ లో ఐడీపీఎల్‌ను అప్పటి ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. ఐడీపీఎల్ సంస్థ ఎంతో మందికి గొప్ప వాళ్లను తయారు చేసింది.

వివరాలు 12లో

## రాజకీయం కోసం దాడులు సరికాదు
### మమ్ములను బలిపశువులు చేయకండి
### ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం

**హైదరాబాద్,నవంబర్13తెలుగు వెలుగు:**

రాజకీయాలు చేసుకోండి.. కానీ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయకండని రాజకీయ నాయకులకు ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, అధికారులపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు.

వివరాలు 2లో



## దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం
# చెల్లదు



**న్యూఢిల్లీ,నవంబర్13తెలుగు వెలుగు:**

బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ పక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం నిందితులో లేక దోషులో అయినంతమాత్రానా, వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగవ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది.

వివరాలు 2లో

- జడ్జిలా వ్యవహరించే అధికారం లేదు
- ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది
- నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా
- రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం
- చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ
- ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు
- సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు...




## 21, 22 తేదీల్లో
# రాష్ట్రపతి పర్యటన
### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్,నవంబర్13తెలుగు వెలుగు:**

ఈ నెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు నగరంలో భారత రాష్ట్రపతి ముర్ము పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు.

వివరాలు 2లో

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారులపాలు
### వారం రోజులుగా కొనుగోళు కేంద్రాల వద్దనే ధాన్యం
### బోనస్ మాట దేవుడెరుగు.. కొనే నాథుడే లేడు : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

క్వింటాల్‌కు రూ. 500 ఇస్తానన్న సీఎం రేవంత్ బోనస్ మాట దేవుడెరుగు.. కనీసం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడే లేడని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

వివరాలు 12లో



## ఇందిరమ్మ పాలన కాదు..
# రాక్షస పాలన
### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్, నవంబర్ 13 తెలుగు వెలుగు:**



ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం, రాజీవ్ పరిపాలన అని చెబుతూనే రాక్షస పాలన సాగిస్తుందని విమర్శించారు. పచ్చని పొలాల్లో ఫార్మసిటీ పేరిట చిచ్చుపెట్టారు. న్యాయం కోసం ప్రజలు ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. నడి రాత్రి రైతులను అరెస్టు చేయడమే మీ రైతు రాజ్యమా..? అని ప్రశ్నించారు. ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకలపై ఎన్ని ఆంక్షలు పెట్టినా ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు బీఆర్‌ఎస్ పార్టీ భయపడదన్నారు. జనం మిమ్మల్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల తరపున బీఆర్‌ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని, అక్రమంగా అరెస్టు చేసిన పట్నం నరేందర్ రెడ్డి, రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## గురివింద సామెత చందంగా
## కెటిఆర్ వ్యవహారం !

తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని వేమన ఏనాడో చెప్పాడు. ఇది అచ్చంగా బిఆర్ఎస్ నేతలకు వర్తిస్తుంది. మరీ ముఖ్యంగా కెటిఆర్, హరీష్ రావులకు అచ్చుగుద్దినట్లుగా ఉంటుంది. మొగుణ్ణి కొట్టి మొగుసాలకు ఎక్కిందన్నది సామెత. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మీదపడి ఏడుస్తున్నారు. పదేళ్ల పాపాల గురించి మాట్లాడరు. తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పరు. తమ పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పరు. ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పరు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలి. నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా పదినెలల ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగుదాం. కానీ పదేళ్ల అవినీతి గురించి చర్చించకుండా..కేవలం పది నెల్లలోనే అవినీతి జరిగిందని చెప్పడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. ముందుగా పదేళ్ల అవినీతిపై ఊరూవాడా చర్చిద్దాం. ఎవరెవరి భూములు పోయాయో, ధరణితో ఎంతమందిని మోసం చేశారో చర్చిద్దాం. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా ర్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఆ తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. ఆ తర్వాత కొద్ది పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు పార్టీ మారడంతో కారు పార్టీలో నిస్తేజం నిండింది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయ మౌనం పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం దారుణం కాక మరోటి కాదు. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇవన్నీ ప్రజలు నమ్ముతారని అనుకుంటే అవివేకం తప్ప మరోటి కాదు. ఇవన్నీ ఎక్కడ మెడకు చుట్టుకుంటాయో అన్న భయంతోనే కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరి స్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. అంశాలవారీగా కాంగ్రెస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. గతంలో ఎమ్మెల్యేలను మరి గొర్రెల్లాగానే కొనుగోలు చేశారా అన్నది చెప్పాలి. నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వరదలు, రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికలపూడి గాంధీ సవాళ్ల వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఇంత ప్రజాస్వామ్యయుతంగా మాట్లాడుతున్నారంటే అది రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిన స్వేచ్ఛ అని చెప్పక తప్పదు. గతంలో జర్నలిస్టులను మాట్లాడనీయలేదు. సోషల్ మీడియా వారిపైనా కేసులు పెట్టారు. వేధింపులు చేశారు. సిఎంను కలవకుండా చేశారు. మంత్రుల దగ్గరకు రాకుండా

కట్టడి చేశారు. ఇన్ని మాట్లాడుతున్న కెటిఆర్ తన హయాంలో జరిగిన అవినతి కేసుల గురించి ముందుగా సమాధానం చెప్పాలి. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ.55 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో కెటిఆర్‌ను ఎసిబి అరెస్టు చేస్తోందని కాంగ్రెస్ మంత్రులు గత కొద్ది రోజులుగా చెబుతున్నారు. అరెస్టుపై గవర్నర్ అనుమతి తీసుకున్నారని త్వరలోనే కేటీఆర్ అరెస్టు అవడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రి కేటీఆర్ ఢిల్లీ యాత్ర అందరినీ ఆకర్షించింది. అరెస్టు నుండి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వ సాయం కోసమే ఢిల్లీ వెళ్లారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన చేశారు. గతంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు బెయిల్ ఎలా వచ్చిందో కూడా తమ వద్ద ఆధారాలున్నాయని చెప్పడం గమనార్హం. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కేటీఆర్ ఢిల్లీలో కాలుపెట్టడం మరింత సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్‌కు లోపాయకారి ఒప్పందం ఉందని అందరికీ తెలిసిదే. బీజేపీ నేతలతో మంతనాలు జరిపేందుకేనా అన్న ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో తెలంగాణలో తనపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మంత్రి కేటీఆర్ అమృత్ టెండర్ల వ్యవహారన్ని తెరపైకి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అమృత్ పథకంలో స్కాంకు తెరలేపారని ఆరోపించారు. అమృత్ పథకంలో పనులకు గాను 8888 కోట్ల టెండర్లను పిలిచిన రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డి కంపెనీ కట్టబెట్టారని కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయనకు అందజేశారు. పార్లమెంట్ సమావేశాల్లోగా రేవంత్ సర్కార్ పై చర్యలు తీసుకోవాలని ఢిల్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా రెవెన్యూ మంత్రి పొంగులేటికి సంబంధించిన స్కాంలను బయటపెడతానని హెచ్చరించారు. తప్పులేదు. రేవంత్, పొంగులేటిలు తప్పు చేసివుంటే కోర్టుకీడ్చాల్సిందే. అందుకే అందిరి అవినీతిపైనా చర్చ జరగాలి. విచారణ జరగాలి. కేసులు వేయాలి. అందుకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు మాత్రమే పరిష్కారం చేయగలవు.

# వికారాబాద్ ఘటనపై
# ప్రభుత్వం సీరియస్

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించడం లేదని, అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి దాడి చేయించారని డిప్యూటీ సీఎం భట్టి ఆరోపించారు. భూమి కోల్పోతున్న రైతుల బాధ తమకు తెలుసని, భూమి కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామని భట్టి చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధితోనే రూరల్ ఏరియా అభివృద్ధి చెందుతుందని వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే భూసేకరణ కీలకమని ఆయన తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తే తప్ప ప్రపంచంతో పోటీ పడలేమని భట్టి స్పష్టం చేశారు. కొడంగల్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ప్లాన్ చేస్తున్నామని, రూరల్ ఏరియాకు అభివృద్ధిని విస్తరింపజేస్తామని ఆయన వివరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తాము ప్రజల పక్షాన పోరాడామని, తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ తరహాలో వ్యవహరించలేదని బీఆర్ఎస్ తీరుపై భట్టి మండిపడ్డారు. ఉద్యమంలో కూడా అమాయకులను రెచ్చగొట్టా రని, మీ కోసం అమాయక ప్రజలు బలి కావాలా అని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. దాడి ఘటనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై దాడి చేయడం అమానుషమని, అధికారం కోల్పోవడంతో ఫ్రస్టేషన్ లో బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దాడులను ప్రోత్సహిస్తున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. దాడి చేసిన వారితో పాటు దాడికి ప్రోత్సహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను, పాల్గొన్న వారిని విడిచిపెట్టమని.. అందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కలెక్టర్, అధికారులపై దాడికి పాల్పడిన వారు కేటీఆర్‌తో ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేయవచ్చని సూచించిన మంత్రి.. కలెక్టర్, అధికారులపై దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని తప్పుబట్టారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఇక ఫోన్ ట్యాపింగ్‌లో ఉన్నవాళ్లు జైలు ఊచలు లెక్క పెట్టాల్సిందే.. వారు ఎక్కడ దాక్కున్న రప్పించి జైలుకు పంపిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ముగ్గురు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ పత్తి కొనుగోళ్లపై నెలకొన్న సందిగ్ధంపై నోరు మెదపడం లేదని.. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ కనీసం పత్తికి మద్దతు ధర గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. నోరు తెరిస్తే మూసీ ప్రక్షాళను అడ్డుకుంటామని మాట్లాడుతున్నారు తప్ప రైతుల గురించి మాట్లాడటం లేదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొందరు రైస్ మిల్లర్ల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. రైతులను ఇబ్బందులు పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని.. రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరిక చేశారు. వారం రోజులల్లోగా మొత్తం ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే రైతులు వరి కోతలు ప్రారంభించారని.. రైస్ మిల్లర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వికారాబాద్ ఘటన వెనుక ఉన్నవారిని గుర్తించి.. ఆ నిందితులను మీడియా ముందు ప్రవేశ పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రైతుల పేరుతో కొందరు పింక్ కలర్ ముసుగు వేసుకుని దౌర్జన్యానికి పాల్పడ్డారని మంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘటన వెనక ఎవరున్నారో బయటపెడతామని చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమానికి హాజరైన మంత్రి.. భూములు, ఇళ్ల సమస్యలు, హౌసింగ్ బోర్డు ఇందిరమ్మ ఇళ్ల గురించి అధికంగా దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చినట్లు మీడియాకు తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతీ పేదవారికి ఇళ్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించామన్నారు. 24 లక్షల ఇళ్లు పేదలకు ఇస్తామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చామని.. ఇచ్చిన మాట ప్రకారం ఇండ్లు ఇస్తామని చెప్పారు. మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం డబ్బులు ఇస్తామని ఆయన చెప్పారు. గ్రామ సభలు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలోనే రోల్

# ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. దర్భంగా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రధాని మోదీ ఎయిమ్స్ దర్భంగాను ప్రారంభించారు. 1260 కోట్ల రూపాయలతో భాగల్‌పూర్ ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశారు. ఆరోగ్య రంగంలో ప్రధానంగా ఐదు అంశాలపై మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేదలకు మంచి ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రధాన మంత్రి అన్నారు. దర్భంగా ఎయిమ్స్ బీహార్ ఆరోగ్య రంగంలో భారీ మార్పు తీసుకువస్తుందని ఆయన అన్నారు.దేశప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, వారి జీవితాలను సులభతరం చేయడం మా ప్రధాన కర్తవ్యమని ప్రధాని మోదీ అన్నారు. దర్భంగా ఎయిమ్స్ నిర్మాణంతో మిథిలా, కోసి, తిర్హుట్ ప్రాంతాలతో పాటు, పశ్చిమ బెంగాల్, అనేక పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు ఉంటాయి. పొరుగు దేశం నేపాల్ నుండి వచ్చే రోగులు కూడా ఈ ఆసుపత్రిలో చికిత్స పొందగలరు.దేశంలో ఆరోగ్యానికి సంబంధించి మా ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో పనిచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మా మొదటి దృష్టి వ్యాధి నివారణపై ఉంది. వ్యాధిని సక్రమంగా నిర్ధారించడంపై రెండో దృష్టి, ప్రజలకు ఉచితంగా, చౌకగా వైద్యం అందించడం, వారికి తక్కువ ధరకే మందులు అందజేయడం, వైద్యుల కొరతను అధిగమించడం, చిన్న పట్టణాల్లోనూ అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించడం నాల్గవ దృష్టి. దేశంలో ఐదవ దృష్టి ఆరోగ్య సేవల్లో సాంకేతికతను విస్తరించడం ముఖ్యమని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని పేదల జీవితాల్లో పెనుమార్పు తెస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది చికిత్స పొందారు. ఆయుష్మాన్ భారత్ పథకం లేకుంటే వీరిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చేరి ఉండేవారు కాదు. ఆయుష్మాన్ యోజన ద్వారా కోట్ల కుటుంబాలు దాదాపు రూ.1.25 లక్షల కోట్లు ఆదా చేశాయని అన్నారు. బిహార్ లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బిహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని.. కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

మొదటి పేజీ తరువాయి

నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది. ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే పక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత పక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది.'కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..?అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజమానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశమైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగి స్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేనని హెచ్చరించింది.

## 21, 22 తేదీల్లో
# రాష్ట్రపతి పర్యటన

మొదటి పేజీ తరువాయి

పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ÷ర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఓంజఆ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రాజకీయం కోసం
# దాడులు సరికాదు

మొదటి పేజీ తరువాయి

విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన అధికారులపై దాడి చేయడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బండలు.. కర్రలతో దాడి చేశారని.. తెలంగాణ ఉద్యమం సమయంలో కూడా ఇలాంటి దాడులు జరగలేదని అన్నారు.కులగణన చేసే సమయంలో కూడా అధికారులు, సిబ్బందిపై మాటలతో దాడి చేస్తున్నారని.. ఇది మంచి పద్ధతి కాదన్నారు. లగచర్లలో కలెక్టర్‌పై దాడి జరిగితే ఐఏఎస్ సంఘాలు ఖండించలేదని.. ఉద్యోగ సంఘాల నేతలుగా మేం ఆ దాడిని ఖండిస్తున్నామన్నారు. కలెక్టర్, అధికారులపై దాడిచేసిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భౌతిక దాడులతో విధి నిర్వహణ సమయంలో మా స్వేచ్ఛను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లగచర్ల దాడి తర్వాత తెలంగాణాలో ఉద్యోగులు భయంతో పని చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు భూసేకరణ జరగకుండా ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. లగచర్లలో మొన్నటి దాడి చూస్తే సిగ్గుగా ఉందని.. ఈ ఘటనతో తర్వాత ఒంటరిగా మహిళా వెళ్లి ఉద్యోగం చేస్తదా అని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు జనాలను రెచ్చగొట్టకుండా.. చైతన్యపర్చాలని సూచించారు. లగచర్ల దాడికి నిరసనగా 2024, నవంబర్ 14వ తేదీన లంచ్ అవర్లో నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు.

# రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

## మెడిసిన్ ఎక్కువ ధరకు అమ్ముతున్న హాస్పిటల్స్, మెడికల్ షాపులపై చర్యలు

**ప్రస్తుత అవసరాలకు సరిపడేలా డ్రగ్ ఇన్స్పెక్టర్ల భర్తీకలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్**

**ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ టీమ్**

**డీసీఏ అధికారులతో రివ్యూలో మంత్రి దామోదర రాజ నర్సింహ**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్: నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే వారిపై, వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (%ు+వీ-ూ×ణజ%) అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్, %వ్ష%.) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించగలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు. 2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని.. కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి



ఆదేశించారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్ని డీసీఏ(డ్రగ్ కంట్రోల్ అథారిటీ) అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్‌గా మెడిసిన్ సాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ ప్రక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించకపోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ వివి.కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షలు సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలి

**పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు**

**గ్రూప్ - పరీక్షలు రాసే అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవంబర్ 13 తెలుగు వెలుగు:**



వికారాబాద్ జిల్లాలో నిర్వహించబోయే గ్రూప్ -3 పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గ్రూప్-3 పరీక్షలో ఎలాంటి తప్పులకు తావునీయకుండా సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులకు సూచించారు. బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నవంబర్ 17,18 తేదీల్లో నిర్వహించే గ్రూప్-3 పరీక్షలకు సంబంధించి చేపట్టాల్సిన విధులు, జాగ్రత్తలపైఉన్నతాధికారులతో కలిసి కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, కలెక్టర్ కార్యాలయ సముదాయంలో చీఫ్ సూపరింటెండ్స్, రూట్ ఆఫీసర్స్, బయోమెట్రిక్ అధికారులు, పరిశీలకులు, ఇన్విజిలేటర్ లు శిక్షణ పొందుతున్న అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు, మార్గదర్శకాలను అందించారు. అనంతరం అధికారులు ఉద్దేశించి అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు 10196 మంది అభ్యర్థులు హాజరు అవుతున్నారన్నారు. పరీక్షల నిర్వహణకు 31 కేంద్రాలను గుర్తించగా అందులో వికారాబాద్ మండలంలో 14, తాండూర్ లో 11, పరిగిలో 5 అదేవిధంగా పూడూరు మండలంలో 1 కేంద్రంలో పరీక్షలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎంతోమంది నిరుద్యోగ యువత దీర్ఘకాలంగా పరీక్షలకు సిద్ధమవుతున్నారని, ఇలాంటి కీలకమైన పరీక్షను సవాల్ గా తీసుకొని అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులు ఎలాంటి తప్పిదాలు చేసిన తీవ్రమైన చర్యలు ఉంటాయనే విషయాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. ఇప్పటికే పరీక్షా విధులకు కేటాయించిన అధికారులకు ఎలాంటి మినహాయింపు ఉండదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు తీసుకురాకుండా ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రాల్లోకి పంపించాలని ఆయన సూచించారు.



పరీక్ష కేంద్రాల వద్ద పూర్తి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళా అభ్యర్థులను తనిఖీ చేసే క్రమంలో కచ్చితంగా మహిళా సిబ్బంది, మహిళా పోలీసులు ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రానికి గంట ముందే రావడానికి సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ అభ్యర్థులకు సూచించారు. గ్రూప్-3 పరీక్షలు నవంబర్ 17న రెండు విడతలుగా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 10 గంటల నుండి 12-30 వరకు అదేవిధంగా రెండవ విడత మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5-30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 18వ తేదిన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అభ్యర్థులు పరీక్షా సమయానికి గంట ముందుగానే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చేలాగా ప్రణాళికతో ఉండాలని ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్, శిక్షణ కార్యక్రమంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ రీజినల్ కోఆర్డినేటర్లు అరవింద్ రెడ్డి, నరేంద్రబాబు, డి.ఎస్.పి జానయ్య, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నేహమత్ అలీ లు పాల్గొన్నారు.

# గ్రూప్ -3 పరీక్షల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 తెలుగు వెలుగు:**

నవంబర్ 17,18 న నిర్వహించే గ్రూప్-3 పరీక్షకు సంబంధించి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ తెలిపారు. జిల్లాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు 10196 మంది అభ్యర్థులు హాజరు అవుతున్నట్లు ఇట్టి పరీక్షలను 31 కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే నవంబర్ 14 నుండి 18 వరకు ఉదయం 8 నుండి రాత్రి 10 గంటల వరకు 08416235291 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.



# జిల్లాలో నిర్వహించే గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: ఏఎస్పీ

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 13**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా గ్రూప్ -3 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని, బయోమెట్రిక్ ద్వారా పరీక్షలను రాయబోయే అభ్యర్థులను గుర్తించడం చాలా ముఖ్యమని అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు అన్నారు. ఈ నెల 17, 18 తేదీన నిర్వహించబోయే గ్రూప్ 3 పరీక్షల నేపథ్యంలో సంబంధిత అధికారులు ఆసిఫాబాద్ కాగజ్ నగర్ డివిజన్ చీఫ్ సూపరింటెండెంట్ బయోమెట్రిక్ ఇన్విజిలేటర్స్ కి శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా ఉంది

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు.

**ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య**

**తెలుగు వెలుగు కూసుమంచి 13 నవంబర్**

ఈ సంవత్సరం మన పత్తి రైతుల బాధలను మనం అనేక సందర్భాలలో ప్రభుత్వాలకు, అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్నాం. కానీ మన పత్తి రైతుల ఆవేదన చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లుగా ఉందని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గుర్రం అచ్చయ్య అన్నారు. తిరుమలాయపాలెం మండలం గోల్తాండ భాగ్యలక్ష్మి జిన్నింగ్ మిల్లు ని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ప్రతినిధి బృందం పరిశీలించటం జరిగింది. ఆ పరిశీలనలో 12,8% తేమ శాతం ఉన్న సరుకునే ఖరీదు చేస్తున్నారు అలా కాకుండా నిబంధన లేకుండా కొనాలని చెప్పి రాష్ట్ర , కేంద్ర మంత్రులు కూడా ప్రకటనలు ఇచ్చి ఉన్నారు మంత్రులు ఇచ్చిన హామీలను అమలుజరపాలని కోరుతున్నాం. ప్రభుత్వం దగా,-సి సి ఐ కనుమరుగు-పత్తి రైతు కంట కన్నీరు కారుతుందని అన్నారు. ఎలాంటి నిబంధన లేకుండా పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలన్నారు., జిన్నింగ్ మిల్లు దగ్గరకు వచ్చిన రైతులతోటి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు మల్లీదు నాగేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు. సహాయ కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు. ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకులు కమ్మ కోమట్టి నాగేశ్వరరావు. ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య. జిల్లా అధ్యక్షులు ఆర్ శివలింగం. జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి. హనుమంతరావు. ఏఐపీకేఎస్ పాలేరు డివిజన్ కార్యదర్శి మారుతి మల్లయ్య. డివిజన్ అధ్యక్షుడు బానోతు శంకర్. ఏఐపీకేఎస్ ఖమ్మం జిల్లా నాయకులు కే లోతు లక్ష్మణ్. సోమనపల్లి వెంకటేశ్వర్లు. ఈర్ల వెంకట అప్పారావు. ఎడ్లపల్లి నవీన్. పులిగుజ్జు. వెంకటస్వామి. తదితరులు. ఇట్లు కమ్మ కోమటి నాగేశ్వరరావు ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకులు. ఫోటోలు ఉన్నవి



# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర అతి కీలకమైనది

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ముస్తాబాద్ మండలం పోతుగల్ శ్రీ రేణుకా మాత ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అట్టి కెమెరాలను గౌడ సంఘం సభ్యులతో కలిసి ఎస్సై గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గ్రామాలలోని ప్రముఖ దేవాలయాలు, వ్యక్తిగత ఇండ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. సీసీ కెమెరాలతో దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టవచ్చని వెల్లడించారు. అంతేకాకుండా తల్లితగతిన నేరానికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి రిమాండ్కు తరలించవచ్చని పేర్కొన్నారు. కావున మండల ప్రజలు వీలైనంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బాధ వేణి శ్రీనివాస్ గౌడ్, సభ్యులు బాధవేణి స్వామి గౌడ్, కోళ్ల కృష్ణ గౌడ్, చేపూరి అంజయ్య గౌడ్, జిల్లెల్ల రవీందర్ గౌడ్, బాధవేణి నరసయ్య గౌడ్, బాధవేని పరుశరాములు గౌడ్, కోళ్ల నారాయణ గౌడ్, కోళ్ల సతీష్ గౌడ్, నామపురం శ్రీనివాస్ గౌడ్, పడాల నరసింహులు గౌడ్, మరియు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు వినియోగదారుల అవగాహన సదస్సు.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి- సదాశివపేట)**

సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వినియోగదారుల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు, విజయ్ కుమార్ మాక్యం కన్స్యూమర్ ఫోరం మెంబర్, అమృత శ్రీ జిల్లా ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్, అనిల్ కుమార్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతైనా అవసరమని అన్నారు. విద్యార్థులు నిత్య జీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండటానికి, ఒకవేళ సమస్యలు వస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పడతాయని సూచించారు. సమాచార హక్కు చట్టం, పలువాహనాలు చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, న్యాయ సేవ సహాయం పై పలు చట్టాల పైన విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు అందరూ చట్టాలను గౌరవిస్తూ అవసరమైతే తోటి వారికి తెలియజేస్తూ సమాజానికి ఆదర్శవంతంగా ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు, కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు కళాశాల లెక్చరర్లు, శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగం రవి, శ్రీ సాధన కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# హుజూరాబాద్ అగ్రికల్చర్ నూతన మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్ గా గూడూరి రాజేశ్వరి.

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 13 )

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితెల ప్రణవ్,అధ్యక్షతన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో నియోజకవర్గంలోని హుజురాబాద్,వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తు,సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వం ఉత్తర్వులు జారీ..హుజూరాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్ గా గూడూరి రాజేశ్వరిని నియమించారు.. సంబంధిత పత్రాలను బుధవారం రోజు వోడితల ప్రణవ్ చేతులు మీదుగా వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వామి రెడ్డి,మహేందర్ గౌడ్, శంకర్ తిరుపతి, ఇమ్రాన్,కుమార్ సంపత్, కిరణ్ రెడ్డి,పాల్గొన్నారు..



# ఉమామహేశ్వరి దేవాలయంలో కార్తీక సందడి

## పి,రమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతుల ఆధ్వర్యంలో

## ప్రత్యేక పూజలు, కార్తీక దీపాలు

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి

శివంపేట మండల కేంద్రంలో కొలువైన పురాతన ఉమామహేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్లోళ్ల రమాదేవి తిరుపతిరెడ్డి పుణ్య దంపతుల సహకారంతో లక్షదీపర్చిన నిర్వహించారు. లక్ష కార్తీకదీప లు వెలిగించడంతో ఆలయ పరిసరాలు దీపాల కాంతులతో వెలిగి పోతూ అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఉమామహేశ్వర స్వామి దేవాలయమునకు వచ్చిన భక్తులకు పబ్బ స్వరూపారాణి రమేష్ గుప్త పుణ్య దంపతులు, మరియు పట్లోళ్లరమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతులు. దర్శనమునకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల అన్నపూర్ణాదేవి, గోవిందరాజ్ గుప్తా పుణ్య దంపతులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, శివంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పెరేడ్.., పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం

( సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న హెూమ్ గార్డ్స్ కు వీక్లీ పెరేడ్.దర్బార్ నందు హెూమ్ గార్డ్స్ సమస్యలను అడిగి తెలుసుకున్నా జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్ ఈ రోజు తేది: 13.11.2024 నాడు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్ నందు జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న హెూమ్ గార్డ్స్ కు దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ . ఈ సందర్భంగా హెూమ్ గార్డ్స్ కు పరేడ్ నిర్వహించి, డ్రిల్ చెక్ చేయడం జరిగింది. రోజు వ్యాయామం ఆరోగ్యానికి శ్రేయస్కరమని, సిబ్బంది, అధికారులు ప్రతి రోజు వ్యాయామం చేయాలన్నారు. శారీరకంగా శక్తి సామర్థ్యాలతో ఉన్నప్పుడే ఎలాంటి విధులనైనా ధైర్యంగా నిర్వహించగలమని, ప్రతి రోజు వ్యాయామం చేస్తూ.. శారీరకంగా ఫిట్ గా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి, తమకు కేటాయించిన విధులనుసక్రమంగానిర్వర్తించాలన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. వ్యక్తిగత లేదా డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలున్న అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా జిల్లా పోలీసుశాఖ పరంగా అన్ని రకాల సహాయ సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక అర్హతలున్న సిబ్బంది ముందుకు రావాలని, వారి అర్హత, ప్రతిభ ఆధారంగా డ్యూటీలను వినిపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, ఆర్మూడ్ రిజర్వ్ డియస్పి నరేందర్, ఆర్.ఐ.లు రాజశేఖర్ రెడ్డి, డానియెల్ మరియు ఆర్.ఎస్ఐ లు ఉన్నారు.





## రాజ్ ఠాకూర్ మక్కానె సింగ్ చేస్తున్న కృషి..చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకుల

# దుష్ప్రచారం మానుకోవాలి...!

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్...

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 13 )

రామగుండం నియోజక వర్గం ఒకప్పటి మేడారం నియోజక వర్గం ఈ నియోజక వర్గంలో ఇప్పటి రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎంఎల్ఏ గెలువక సుమారు 30 సంవత్సరాల కాలం రాష్ట్రం లో కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గెలువకపోవడం గత ఏడాది చివరలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఇక్కడి ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారు తనను గెలిపించిన ప్రజల ను గెలిపించాలని రామగుండం నియోజక వర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజలకు వెన్నుదన్నుగా ఉంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు..అత్యధిక నిధులను మంజూరు సాధించి ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను ఇక్కడికి ఆహ్వానించి అభివృధి పనులకు శ్రీకారం చుట్టారు నిత్యం ఇక్కడి ప్రాంతానికి ప్రజలకు మంచి జరగాలని రాష్ట్ర ప్రభుత్వం అధి నేతలను ఒప్పించి పరిశ్రమలు అత్యధికం గా నిధుల కోసం కోసం నిర్విరామంగా కృషి చేస్తుంటే రాజ్ ఠాకూర్ మక్కాన్ తాను ఎన్నికల్లో ఇచ్చిన మాట కు కట్టు బడి పనిచేస్తున్న నేపథ్యంలో ప్రజల్లో రోజు రోజుకూ పెరుగుతున్న ఆదరణ చూసి ప్రజలకు మంచి జరుగుతుంటే జీర్ణించు కోని ప్రతిపక్ష బా రా స నాయకులు కాంగ్రెస్ పార్టీ పై మా నాయకులు రాజ్ ఠాకూర్ మక్కానె సింగ్ పై దుష్ప్రచారం చేస్తున్నారు బురద జల్లె ప్రయత్నం చేస్తున్నారు ఇట్టి చర్యలను ప్రజలు ఏమాత్రం నమ్మిత లేరు ఇవి అసత్యపు ఆరోపణలుగా ప్రజలు భావిస్తున్నారు ఎంఎల్ఏ గా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు ప్రజల మద్యలో ప్రజల కోసం కృషి చేస్తున్న జన నేత గా పేరు తెచ్చుకున్న వ్యక్తి రాజ్ ఠాకూర్ రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ గార్ నీ 2018 ఎన్నికల్లో గెలిపిస్తే రామగుండం ను జిల్లా గా చేసే వారు అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఇపుడు రుడా ఏర్పాటు కోసం పట్టు పట్టి సాధించి ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్



మక్కన్ సింగ్ తన సమర్ధత చాటి చెప్పారు అని అనునిత్యం శ్రీధర్ బాబు సహకారం ఇతర ప్రభుత్వ పెద్దల అండ దండలు మెండుగా ఉన్న రాజ్ ఠాకూర్ మక్కానె సింగ్ చేస్తున్న కృషి ఈ నియోజక వర్గం అభివృద్ధి లో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నియోజక వర్గం గా ఉంటుంది అనడం లో ఎలాంటి సందేశం లేదు ఇది ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు ముక్త కంఠంతో అంటున్న మాట అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్య దర్శి మంతెన వెంకటేష్ అన్నారు.

ఇప్పటి కైనా ఇక్కడ జరుగుతున్న అభివృద్ధినీ అడ్డుకునే విమర్శలు మానుకుని రామగుండం నియోజక వర్గ అభివృధి కోసం నగర అభివృద్ధి కోసం బాధ్యత ఉన్న ప్రతిపక్ష నాయకులుగా నిర్మాణాత్మక రీతిలో సలహాలు సూచనలు ఇవ్వాలి లేదంటే అభివృధి నీ అడ్డుకునే ప్రయత్నాలు ఈ విధంగా చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెపుతారు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్య దర్శి మంధేన వెంకటేష్ ,పేర్కొన్నారు.

# ఐకెపి సెంటర్ ను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం పరిధిలోని విరోజ్ పల్లి గ్రామంలో రైతుల ఫిర్యాదు మేరకు జిల్లా విజిలెన్స్ అధికారులు బుధవారం ఐకేపీ సెంటర్ ను సందర్శించారు. ఐకెపి సెంటర్లకు వచ్చి తుకంలో రైతులకు జరుగుతున్న అన్యాయాం గురుంచి రైతులను అడిగి తెలుసుకున్నారు.తూకంలో ఎలాంటి అవకతవకలు జరిగిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకుంటామనీ రైతులకు తెలియజేశారు. ఇకపై తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని మండల అధికారులకు సూచనలు ఇచ్చారు. రైస్ మిల్లర్లు ఐకేపీ లో కాంట జరిగిన వడ్లుకు తరుగు తీసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు.రైతులకు న్యాయం జరిగేలా రైస్ మిల్లర్ల యజమానులతో మాట్లాడాలని అధికారులకు సూచనలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారులు అడిషనల్ ఎస్పీ ద్రోణాచార్యులు, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, సాంబశివులు, తహసీల్దార్, ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరి, రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు కందుకూరి రవి, ఏపీఎం గోపాల్, వై రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి ఆడంబరాలు నిర్వహించవద్దు

తెలుగు వెలుగు ఖమ్మం నవంబర్ 13

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు తన అభిమానులకు కాంగ్రెస్ కార్యకర్తలకి కీలక విజ్ఞప్తి ఈనెల 15వ తారీఖున తన పుట్టినరోజు సందర్భంగా ఎలాంటి ఆడంబర కార్యక్రమాలను నిర్వహించవద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తన అభిమానులకు కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం కేక్ కటింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని రాష్ట్రమంత్రి తుమ్మల గారు విజ్ఞప్తి చేశారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో తెలుగు ప్రజలు తనపై చూపించిన అభిమానంతో జిల్లా సమగ్ర అభివృద్ధి తో పాటు రాష్ట్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని భవిష్యత్తులో కూడా మీ ప్రేమ అభిమానాలతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితోపాటు జిల్లాలో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని శ్రీరామచంద్రుడు దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు.




# బాలల దినోత్సవం లో బాగంగా న్యాయ అవగాహనా సదస్సు

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు %ఖ+దీఎ% జిన్నారం, గుమ్మడిదల మరియు కాశీపూర్ , సంగారెడ్డి జిల్లా , నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారి ఆధ్వర్యంలో లు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.పిల్లలకు నిర్వహించిన వ్యాసరచన పోటీలు బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# కుక్కలు కోతుల బెడద నుండి గ్రామ ప్రజలను కాపాడండి

తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 13

ఈరోజు పోచారం గ్రామంలో కుక్కలు మరియు కోతుల బెడద బీభత్సం సృష్టిస్తున్న ఇందుమూలంగా పోచారం గ్రామం సెక్రటరీ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది వాటిని పరిష్కరించాలని కోరుతూ పోచారం గ్రామ శాఖ సిపిఎం కార్యదర్శి రెడ్డి మల్ల వెంకటయ్య మరియు శాఖ సభ్యులు తాటికొండ నరేందర్ రెడ్డి ఇరుగు రంగ కుక్క పుల్లయ్య మునారి సందీప్ అందజేయడం జరిగింది. ఇట్లు. పోచారం గ్రామ శాఖ సిపిఎం



# జిల్లాలో ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కొనసాగుతుంది

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా తెలంగాణ
తెలుగు వెలుగు ప్రతినిధి




బుధవారం రామాయంపేట మున్సిపాలిటీలో కుటుంబ సర్వేను మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క నిరుపేద కి అందించాలనే లక్ష్యంతోనే సమగ్ర సర్వే కి శ్రీకారం చుట్టిందన్నారు జిల్లా వ్యాప్తంగా 02 లక్షల 20 వేల కుటుంబాలకు గాను 1600 మంది ఎన్యూమరేటర్స్, 170మంది సూపర్వైజర్, నియమించుకొని సర్వే ప్రక్రియను జిల్లాల సమర్థవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 33 % సర్వే ప్రక్రియ పూర్తి చేశామని, పూర్తిస్థాయిలో పది రోజులలో చివరి దశకు చేరుకుంటుందని చెప్పారు. ప్రజలందరూ ఎటువంటి సందేహాలకు గురికాకుండా, నిరభ్యంతరంగా కుటుంబ సర్వే వివరాలు అందించి ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు. సర్వే ఫారంలో ప్రధాన ప్రశ్నలలో ఎలాంటి సమస్య ఎదురైన వెను వెంటనే ఎన్యూమరేటర్స్, సూపర్ వైజర్లు మరింత సమాచారం తెలుకోవడం కోసం ప్రణాళిక శాఖ నుండి అందించినటువంటి ఎన్యూమరేటర్స్ మార్గదర్శకాల పుస్తకంలో చూసుకోని ఎప్పటికప్పుడు సవరించుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పరిశీలించడానికి మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ మండల అభివృద్ధి అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగం పుంజుకుందని 40 సెంటర్లకు గాను ట్యాగింగ్ చేయడం జరిగిందని డిఫాల్ట్ మిల్లర్స్ 25 శాతం పెనాల్టీ కట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. మిల్లర్స్ కూడా ముందుకు వచ్చినట్లు చెప్పారు. త్వరలో ఇంకా 40 మిల్స్ అందుబాటులోకి వస్తాయని, కొనుగోలు వేగం పుంజుకుంటుందని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం భద్రపరచడానికి కొన్ని గోడౌన్స్ కూడా అందుబాటులోకి ఉంచామన్నారు. వాతావరణ అసమతుల్యతను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు సెంటర్లో అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా టార్పలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. జిల్లాలో ఈసారి ధాన్యం ఎక్కువ మొత్తంలో ఉన్నట్లు ఇతర జిల్లాలకు తరలించేందుకు కమిషనర్ సివిల్ సప్లై వారికి అలాట్మెంట్ ఇవ్వాలని ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమస్యల నివృత్తికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 9281103685 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు సమస్యలు నివృత్తి చేసుకోవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ కమిషనర్, దేవేందర్, తాసిల్దార్ రజని సంబంధిత ఎన్నిమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రో కబడ్డీ పోటీలు ప్రారంభించిన దయాకర్ రెడ్డి

తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 13

రాజేశ్వర పురం లో కబడ్డీ పోటీలను ప్రారంబించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి



## మండల పరిషత్ బాలుర పాఠశాలకు తరగతి గదుల నిర్మాణం

శంకర్పల్లి మున్సిపల్ సెప్టెంబర్ 13 తెలుగు వెలుగు

గదుల కోసం జెడ్ ఎఫ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు రౌండ్ టేబుల్ ఇండియా 303,వారి సౌజన్యంతో భూమి పూజ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ సాత విజయ లక్ష్మి ప్రవీణ్ కుమార్ వైస్ చైర్మన్ వెంకటరామి రెడ్డి , శ్వేత పాండురంగారెడ్డి ,మండల విద్యాధికారి సయద్ అక్బర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మండల రెవిన్యూ అధికారి సురేందర్ గర్ల్స్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేదశ్రీ , ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శోభ రాణి బాలుర ఉన్నత పాఠశాల నుంచి సుజేందర్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయశ్రీ పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు తెప్రోలి, శ్రీనివాస్ హాజరయ్యారు





## ఎద్దుల బాల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న నాగరాజు

తెలుగు వెలుగు కూస్మంచి నవంబర్ 13

ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీల ప్రారంభ పూజ కార్యక్రమంలో పాల్గొన్న బచ్చలకురి నాగరాజు... పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా రైతు సంబరాలు నిర్వహిస్తున్న ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీల ప్రారంభ పూజ కార్యక్రమంలో పాల్గొన్న పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకురి నాగరాజు




## పండాల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని శ్రీ బాలాజీ గార్డెన్స్ లో జరిగిన శ్రీమతి. శ్రీ. పండాల శారద, జగన్నాథం ల ద్వితీయ కుమార్తె అయిన భాగ్యశ్రీ, బొగుడ మంగమ్మ, శివ కుమార్ గార్ల జేష్ఠ పుత్రుడు అయిన మురళీల వివాహవేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో మాలె శ్రీనివాస్, చీలం సురేష్, జగదీశ్వర్ పంతులు, బాంచ సతీష్, మేకల సంగమేశ్వర్, నెల్లి కృష్ణ, పొన్న రాములు, ప్రింటింగ్ ప్రెస్ రవి, మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, నల్ల ఆనంద్, సోమ శంకర్, అఖిల్, నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక కార్యక్రమాలకు విరాళం

### - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి గ్రామ దేవాలయ కమిటీ అభివృద్ధికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి 100116 రూపాయల విరాళాన్ని.. అలాగే నల్లవల్లి గ్రామ పరిధిలోని పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి 10116 రూపాయల విరాళాన్ని చెక్కుల రూపంగా అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ఆ అమ్మవారి కృపతో మండల ప్రజలు నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, చక్రపాణి, వాసుదేవారెడ్డి, సూర్యనారాయణ, నల్తూరు యాదగిరి, ఎల్లయ్య, బిక్షపతి, విష్ణువర్ధన్ ఆయా గ్రామాల దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## బంజారా పోరాట సమితి ఇన్చార్జిగా బాధ్యతలు

### భారతీయ గోర్ బంజారా పోరాట సమితి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన భానోత్ సీతారాం నాయక్

తిరుమలాయపాలెం నవంబర్ 13 తెలుగు వెలుగు కూసుమంచి

భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఆధ్వర్యంలో రవి చందర్ చౌహన్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ పాలేరు నియోజవర్గ ఇంచార్జ్ గా బానోతు సీతారాం నాయక్ ని నియమించడం జరిగింది. సీతారాం నాయక్ మాట్లాడుతూ గిరిజనుల్లో ఉన్నటువంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి గోర్ కమ్యూనిటీ కి కావాల్సినటువంటిగా మౌలిక సదుపాయాలు హెల్త్ ఏజెంట్లు ఎదుర్కొన్నట్టుకుంటే ఒక ప్రధాన సమస్యలను పోడు సమస్యలు తాగునీటి సమస్యలు కోసం పోరాడుతానని పేర్కొన్న జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమంలో భాగంగా జూలూరుపాడు మండల అధ్యక్షుడు భూక్య చరణ్ నాయక్, రాంబాబు నాయక్ ,అన్వేష్ నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఆకుతోట కుమారస్వామి సంచలన వ్యాఖ్యలు

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 13 )



లగచర్ల దాడి కేసులో కేటీఆర్ ప్రధాన సూత్రధారని కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశానికి ఖలిస్తాన్ తీవ్రవాదులు ఎంత ప్రమాదమో..తెలంగాణకు కేసీఆర్ కుటుంబం అంత ప్రమాదంమంటూ, కాశ్మీర్ తీవ్రవాదులు ఎంత డేంజరో..బీఆర్ఎస్ కూడా అంతే డేంజర్ అని ఆయన తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబం పతనం ఖాయమంటూ ఆకుతోట కుమారస్వామి జోష్యం చెప్పారు.

## పట్నం నరేందర్ రెడ్డిని వెంటనే విడుదల చెయ్యాలి

### మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 తెలుగు వెలుగు :

ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా పోరాడుతున్న మాజి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ ని ఖండిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల కష్టాలను విస్మరిస్తూ, అభిప్రాయాలని తుంగలో తొక్కుతున్నప్పుడు ప్రతిపక్ష నాయకులు ప్రజల పక్షణా నిలబడితే నిర్బందిస్తారా? అమాయక రైతుల పట్ల అప్రజాస్వామికంగా తీవ్ర నిర్బంధం ప్రయోగించటం దుర్మార్గం. అరెస్ట్ చేసిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ని, అమాయక రైతులని వెంటనే విడుదల చెయ్యాలి.



## ఘనంగా ఒగ్గు కథ మహోత్సవాలు

### ఒగ్గు కథలను,కళాకారులను ఆదరించాలి..కాపాడుకోవాలి....

### రాష్ట్ర అధ్యక్షులు ఒగ్గు ధర్మయ్య

(తెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ నవంబర్ 13)

కరీంనగర్ జిల్లా ఒగ్గు బీర్ల సంఘం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బొమ్మకల్ గ్రామంలో టీవీఎస్ గార్డెన్ నందు జిల్లా అధ్యక్షులు ఒగ్గరి రాజు అధ్యక్షతన పురుమల్ల శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ఒగ్గు కథ మహోత్సవాలు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర అధ్యక్షులు ఒగ్గు ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి డా. ఒగ్గు రవి, ఒగ్గు మధు ఈర్ల మహిపాల్ లు హాజరయ్యారు. కార్యక్రమం లో భాగంగా ఒగ్గు బీర్ల కళాకారులచే చెప్పబడిన ఒగ్గు కథ కార్యక్రమాలను తిలకించి వారిని సన్మానించడం జరిగింది. ఈ అవకాశం కల్పించిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ హరికృష్ణ కి అధ్యక్షులు సాయిల్ల శివయ్య మరియు మల్లేశం, బైరి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మీస బీరయ్య,పుల్ల కనకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి కుమారస్వామి ఉపాధ్యక్షులు నంగి లక్ష్మీపతి, సాయిల్ల తిరుపతి, ఈరు రాజుమల్లు, కోశాధికారి పుల్ల. మల్లేశం, ఒగ్గరి శేఖర్ ,సాయిల్ల రాజు, రాఘుల మల్లయ్య, శ్రీనివాస్, ఒగ్గరి లింగయ్య,సాయిల్ల బీరయ్య మరియు ఒగ్గు బీర్ల కళాకారులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య, జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య, బీసీ సంఘం కార్యదర్శి చిగుళ్ల శ్రీనివాస్, మేకల ఎల్లన్న మరియు పోలే శ్రీనివాస్ గార్లు హాజరు అయ్యారు.



# సర్వేకు ప్రజలు సహకరించాలి.

## సర్వే వివరాలు గోప్యంగా ఉంటాయి.

## చందాపూర్, పల్వనూరు గ్రామాలలో సమగ్ర సర్వేను పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు.

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర నవంబర్ 13:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే వివరాలపై ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం హత్నూర్ మండలం పల్వనూరు, చందాపూర్ గ్రామాలలో ఇంటింటి సమగ్ర సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే వివరాలు గోప్యంగా ఉంటాయని సర్వే పై ప్రజలు అపోహాలు , ఆందోళన పెట్టుకోవద్దని ప్రజలకు సూచించారు.సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు సరైన సమాచారం ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా సర్వేలో ఎలాంటి తప్పులు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమగ్ర కుటుంబ సర్వే ఫారములు నింపే విధానాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బందికి విరాలు నింపే విధానంపై అవగాహన కల్పించారు. గ్రామాలలో సిబ్బంది సర్వేకు వచ్చిన సమయంలో ఆయా కుటుంబాల వారు ఉండకపోవడంతో సర్వేలో జాప్యం జరుగుతున్నట్లు గ్రహించారు. రేపు సర్వే ఏ ఇండ్లు జరుగుతాయో ముందుగానే ఆయా ఇండ్ల లో నివసించే వ్యక్తులకు సమాచారం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ ఆదేశించారు. సర్వే వివరాలు గోప్యంగా ఉంటాయని సర్వే రికార్డులు స్ట్రాంగ్ రూములలో భద్రపరుస్తామని తెలిపారు.ఎన్యుమరేటర్లు ప్రజలు తెలిపే వివరాలను కోడ్ రూపంలో రాస్తున్నందున ప్రజలు సర్వేపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సర్వే వివరాలు వెంట వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఎన్యుమరేటర్లకు కలెక్టర్ సూచించారు. సూపర్వైజర్లు నోడల్ అధికారులు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎన్యుమరేటర్లకు అవసరమైన సలహాలు సూచనలు అందజేయాలని కలెక్టర్ సూచించారు . అనంతరం చందాపూర్, పల్వనూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం తీసుకువచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి సరియైన సదుపాయాలు కల్పించాలని, రైతులు ధాన్యాన్ని పొలాల దగ్గరనే ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,రైతులకు ఇబ్బంది కలగకుండా వచ్చిన ధాన్యాన్ని తూకం వేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ ఆర్ స్వప్న , తహసీల్దార్ పర్వీన్ షేక్ ,ఎంపిడిఓ శంకర్, ఎన్యుమరేటర్లు , అధికారులు పాల్గొన్నారు





# క్రీడల్లో విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 తెలుగు వెలుగు:**

క్రీడల్లో విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో ను ముందుండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లాలోని శివ రెడ్డి పేట (అనంతగిరిపల్లి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాల/కళాశాల ఆవరణలో 10 వ జోనల్ స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులతో మాట్లాడారు . వివిధ పాఠశాలల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ద్వారా కలెక్టర్ కి స్వాగతం పలికారు.ఈ సందర్బంగా కలెక్టర్ క్రీడాకారులతో మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో ముందుండాలని, క్రిడల వల్ల శారీరక దృఢత్వం తో పాటు మానసికంగా బలపడతారని అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు గెలుపొంది జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని , విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలాన్నారు. క్రీడల్లో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. క్రీడల్లో రాణించినట్లయితే ఉద్యోగల్లో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకేర్ ప్రసాద్ ,సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాల/కళాశాల కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాల ల విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# కేటీఆర్ దమ్ము, ధైర్యం ఉంటే మోడీకి వ్యతిరేకంగా మహారాష్ట్రలో ప్రచారం చేయ్..

ఫార్ములా ఈ రేస్ కేసు భయం పుట్టే ఢిల్లీకి పరుగులు..

దాన్నుంచి తప్పించుకునేందుకే కేంద్ర మంత్రి అమిత్ షా ప్రాపకానికి తంటాలు..

అధికారం పోయినా పొగరు వంగలే ..

అమృత్ టెండర్లు బీఆర్ఎస్ హయంలోనివే ..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శిస్తే సహించేది లేదు..

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 13)**

తెల్లాలేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విషం చిమ్మడం మాజీమంత్రి కేటీఆర్ కు అలవాటుగా మారిందని, ఈ పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు.బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ దమ్ము, ధైర్యం ఉంటే మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ప్రచారం చేయాలని సవాల్ విసిరారు. ఆ దమ్ము లేకనే మహారాష్ట్రలో కాంగ్రెస్ కు ఓటు వేయొద్దని కేటీఆర్ చెబుతున్నారని, అంటే బిజెపితో వారికి లాలూచీ ఉందన్న విషయం స్పష్టంగా బయటపడు తున్నదని పేర్కొన్నారు. చివరికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన శరత్ పవర్ తరపునైనా మహారాష్ట్రలో ప్రచారం చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం, లోక్ సభ ఎన్నికల్లో సీట్లు కోల్పోయినా వారిలో పాయచిత్తం కనిపించడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల నాటకాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని, అధికారం కోల్పోయినా వారి పొగరు వంగలేదని మండిపడ్డారు. ఉనికిని చాటుకునేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వంపై నిత్యం విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చిదిద్దుతుంటే, బీఆర్ఎస్ నేతలు దీన్ని ఒర్వడం లేదని విమర్శించారు. ప్రజల్లో ఎక్కడ తమ ఉనికి కనపడకుండా పోతుందనే భయంతోనే ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ తెచ్చింది అసలైన ఫార్ములా ఈ కాదని అది పెద్ద బోగస్ అని రాజేందర్ రావు ఆరోపించారు. ఫార్ములా ఈ రేస్ కు 55 కోట్ల కేటాయింపు పై ఏసీబీ కేసు నమోదు, విచారణకు గవర్నర్ అనుమతి కోరడంతో కేటీఆర్ లో భయం పుట్టిందని మండిపడ్డారు. దాన్నుంచి తప్పించుకునేందుకే ఢిల్లీకి పరుగులు పెట్టారని పేర్కొన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రాపకానికి నానా తండాలు పడుతున్నారని ఆరోపించారు. ఎన్ని నాటకాలు వేసినా కేసు నుంచి తప్పించుకోలేరని, చేసిన తప్పుకు శిక్ష అనుభవించి తీరాల్సిందేనని, అది నీడ ఎల్లప్పుడు వెంటాడుతూనే ఉంటుందని పేర్కొన్నారు. అమృత్ 2.0 టెండర్లలో అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికే టెండర్లు ఖరారు అయ్యాయని స్పష్టం చేశారు. అమృత్ 2.0 పనులకు రీటెండర్ పిలిచేలా చేసిందే కేటీఆర్ అని మండిపడ్డారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడితే ప్రజల్లో ఉన్న పరువు పోవడం ఖాయమని వెలిచాల రాజేందర్ రావు పలికారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు.



# విజయ గణపతి మందిరానికి శంకుస్థాపన

**తెలుగు వెలుగు ఖమ్మం నవంబర్ 13**

రామన్నపేట శివారు లోని కూర శ్రీనివాస్ పొలంలో స్వయంభువు గా వెలిసిన వినాయకునికి వేద పండితుల సలహాతో విజయ గణపతి గా నామకరణం చేసి స్వామివారికి దేవాలయం కడతామని ఆలోచన చేసి ఈ రోజున శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి కార్యవర్గం మాశెట్టి వరప్రసాద్ వూటూరు లక్ష్మీ నరసింహారావు మంకాల మల్లేశ్వర్ కడవెండి శ్రీనివాస్ జైనా భాస్కర్ ఖమ్మం నగర కార్పొరేటర్ దుద్దుకూరు వెంకటేశ్వరరావు రామన్నపేట గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కోరా శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వారు మా పొలంలో గెలవడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అప్పటి నుండి కూడా స్వామి వారు అనేక సందర్భాలలో మాకు అనుకున్న పనులు అనుకున్నట్లు జరిగే విధంగా చేశారని స్వామివారికి మంచి ఆలయాన్ని నిర్మించి మా శేష జీవితం స్వామి వారికి అంకితం చేయాలని భావిస్తున్నానని అన్నారు గుడి నిర్మాణానికి దాతలు సహకరించవలసిందిగా కోరారు





# "కుల గణనను వ్యతిరేకించే వారు ప్రజా ద్రోహులే"

## - బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

**( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 13 )**



ఎవరైతే కుల గణనను వ్యతిరేకిస్తారో వారు ప్రజా ద్రోహులేనని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన ఎంతో చారిత్రాత్మకమైనదని, రాష్ట్ర పునర్నిర్మాణానికి కుల సర్వే శాస్త్రీయతను కల్పిస్తుందన్నారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు కుల గణన ఎందుకని అడుగుతున్నారని మండిపడ్డారు. కానీ అధికారం ఏ కులం గుప్పిట్లో ఉంది. బడ్జెట్ కేటాయింపులు ఏ కులానికి ఎక్కువగా అందుతున్నాయి. ఏ సామాజిక వర్గాలు ఎంత అభివృద్ధికి నోచుకున్నారు. ఏ స్థాయిలో ఎవరు ప్రభుత్వ పథకాలు పొందుతున్నారు. విద్యా, ఉద్యోగాల్లో ఏ వర్గం ముందంజలో ఉంది అనే విషయాలు తెలుస్తాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సమగ్ర కుల సర్వే చేసి ఆ రిపోర్టు ఆధారంగా తమకు అనుకూలమైన వారికే మేలు చేశారని ఆరోపించారు.

# మత్స్యకారులకు సాంకేతిక శిక్షణ కార్యక్రమం

**తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 13**

1వ రోజు (13-11-2024) మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన వారి ఆర్థిక సహకారంతో, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ మరియు ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ వారి సౌజన్యంతో "ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులకు సాంకేతిక శిక్షణ బదిలీ మరియు క్షేత్రస్థాయి సందర్శన" అను అంశంపై 3 రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా, సహకార సంఘాల నుంచి 22 మంది మత్స్య కారులు హాజరైనారు.డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ గారు మాట్లాడుతూ.... "మత్సరంగంలో ప్రస్తుతం అవలంబిస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం మరియు క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యకారులందరూ సద్వినియోగపరుచుకోగలరని కోరారు.అదేవిధంగా చేపల మేత తయారీలో వాడే వివిధ రకాల ముడి పదార్థాల గురించి క్లుప్తంగా వివరించి వారి యొక్క చేతుల మీదుగా క్షేత్రస్థాయిలో చేపల కోసం వాడే మేతను తయారు చేయించారు.డాక్టర్ జి. గణేష్ గారు ఎస్ఎంఎస్ (ఫిషరీష్) కృషి విజ్ఞాన కేంద్రం పివిఎన్ఆర్ టీవీయు, మామునూరు, వరంగల్ జిల్లా గారు తెలంగాణ జలాశయాలలో చేపల పెంపకం చేపట్టడానికి అనువైన పెంపక పద్ధతులైన దాడి లేదా కంచెలలో చేపల పెంపకం మరియు పంజరాలలో చేపల పెంపక విధానాల గురించి మరియు వాటి యొక్క మేలైన యాజమాన్య పద్ధతుల గురించి క్లుప్తంగా మత్స్య రైతులకు వివరించారు. శ్రీ బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు భారతదేశంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి తెలంగాణ మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు.అదేవిధంగా చేపల చెరువులలో వాడే వివిధ రకాలైన రసాయన పదార్థాల యొక్క లాభనష్టాల గురించి మరియు వాటి యొక్క వాడే మోతాదుల గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించి క్షేత్రస్థాయిలో వారి చేతుల మీదుగా చేపల చెరువులలో వివిధ రసాయనాలను చల్లించారు.



# బొల్లారం మున్సిపల్ ఉద్యోగి మృతి

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

బాధితుని కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ధర్నా విరమించమని డిమాండ్ చేసిన ఆనంద్ కృష్ణారెడ్డి

ఎట్టకేలకు బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ఆర్డీవో రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగతాయారు అధికారుల హామీ

ధర్నా విరమించిన మున్సిపల్ కార్మికులు, ప్రముఖ సంఘ సేవకులు

సఫాయి కార్మికుడి అంత్యక్రియలకు పదివేల ఆర్థిక సహాయం అందించిన కే జి ఆర్ ఫౌండేషన్ అధినేత ఆనంద్ కృష్ణారెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ కార్యాలయానికి చెందిన మున్సిపల్ సఫై కార్మికుడు మరణించడం జరిగింది, అతను నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తిగా చాలీచాలని జీతంతో ఉదయం నుండి రాత్రి వరకు మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి చెత్త చదారం మురుగు కాలువలు శుభ్రం చేస్తూ అనారోగ్యం చెంది విధి నిర్వహణలో మరణించడం జరిగింది,

అయినా ఆ నిరుపేద సఫై కార్మికుడికి ప్రభుత్వ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ అతని కుటుంబానికి ఎటువంటి నష్టపరిహారం కానీ ప్రభుత్వ సహాయం గానీ అందించకపోవడం విడ్డూరంగా ఉందని,నిరంతరం మున్సిపల్ కార్యాలయం ద్వారా చాకిరీ చేయించుకొని వారి కుటుంబాన్ని ఆదుకోకపోవడం విషం పై కే జి ఆర్ ఫౌండేషన్ అధినేత సామాజిక సంఘ సేవకుడు ఆనంద్ కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయలు తక్షణమే తన కుటుంబాన్నికి ఆర్థిక సహాయాన్ని అందించి, మరణించిన ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున న్యాయం చేయాలని వారికి ఉండడానికి ప్రభుత్వ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ ఆర్థిక సాయం కూడా అందించాలని మున్సిపల్ సిబ్బందితో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తు జిల్లా ప్రభుత్వ అధికారులు తక్షణమే సంఘటన స్థలాన్ని కి రావాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది , తక్షణమే ప్రభుత్వ అధికారులు బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, అనంతరం ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన సఫాయి కార్మికులతో నిరంతరం గుడ్డు చాకిరి చేయించుకొని వారికి ఈఎస్ఐ పీఎఫ్ కూడా అవకాశాలు కల్పించకుండా చాలీచాలని జీతాలు ఇచ్చి 150 మంది కార్మికులు ఉండాల్సినటువంటి మున్సిపల్ కార్యాలయంలో 50 మందితో మాత్రమే పని చేయించుకుంటూ వారి ఆలనా పాలన మరిచి వారికి అనారోగ్యాలతో ఇబ్బంది పడుతున్నప్పటికీ వారి సంక్షేమాన్ని మరిచి వారికి సాలీసాలను జీతాలను ఇస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వారి సంక్షేమం మరవడం బాధాకరమన్నారు, సఫాయి కార్మికులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించి వారి కుటుంబాలను ఆదుకోవాలని, బొల్లారం మున్సిపల్ కార్యాలయం సఫాయి కార్మికుని కుటుంబాన్ని అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా ఉన్నత అధికారులను సంబంధిత ప్రభుత్వ అధికారులను ఆనంద్ కృష్ణారెడ్డి డిమాండ్ చేయడం జరిగింది,బాధిత కుటుంబానికి అన్యాయం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతానని కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం సంసిద్ధం చేస్తానని అన్నారు.తక్షణమే ప్రభుత్వ అధికారులు ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని నిరసన కార్యక్రమాన్ని విరమింప చేస్తూ బొల్లారం మున్సిపల్ సఫాయి కార్మికుడు మరణించడం అతని కుటుంబానికి న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని స్పందిస్తూ మరణించిన మున్సిపల్ సపాయి కార్మికుడికి న్యాయం జరిగే విధంగా వారి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఇల్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించుటకు ఉన్నత అధికారులకు సిఫారసు చేస్తున్నామని హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం ఆనంద్ కృష్ణా మున్సిపల్ సఫై కార్మికులు ధర్నా కార్యక్రమాన్ని విరమించుకోవడం జరిగింది.

# బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండాలి

ఉచిత విద్య హక్కు చట్టంలో ఉన్న సదుపాయాలను అమలు చేయాలి

సీడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి వినతి అందించిన బాలబాలికలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 తెలుగు వెలుగు:**

వికారాబాద్ జిల్లా లో చదువుతున్న బాలబాలికలు అందరికీ ఆహ్లాదకరమైన వాతావరణంలో శాస్త్ర విజ్ఞాన సాంకేతికపరమైన విద్యను అందించాలని బాలబాలికల యొక్క హక్కులను పరిరక్షించాలని బాల్య వివాహాలను బాలబాలికల అక్రమ రవాణాను అరికట్టాలని మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా మంచి పోషక పదార్థాలు కలిగిన ఆహారమును అందించాలని బాలబాలికలపై కొనసాగుతున్న హింసను అరికట్టాలని జిల్లాలో బాలబాలికలు అందరికీ మౌలిక వసతులు సదుపాయాలు కల్పించాలని బడి ఈడు పిల్లలు అందరూ బడిలో వుండాలని ఉచిత విద్య హక్కు చట్టం లో వున్న సదుపాయాలు అమలు చేయాలని జిల్లా స్థాయి సలహా మండలి కార్యక్రమం లో భాగంగాచైల్డ్ ఫర్ అల్లియన్స్ కార్యక్రమం లో భాగంగా సీడ్ ఎన్జీవో ఆధ్వర్యంలో బుధవారం రోజు జిల్లా విద్యా అధికారి జి రేణుక మేడమ్ కి బాల బాలికలు వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బాలబాలికలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాలబాలికలు చదువుకునేందుకు అనేక విధాలుగా సదుపాయాలు కానీ కల్పిస్తున్నప్పటికీ ఇంకా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సదుపాయాలను అందుపుచ్చుకొని ముందుకు పోవడంలో జిల్లాలో చదువుతున్న బాల బాలికలు వెనుకబడినటువంటి పరిస్థితి ఉన్నది అట్టడుగు స్థాయిలో ఉన్న బాలబాలికలందరూ కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన చొరవ చూపించి నేడు బాల బాలికలపై కొనసాగుతున్న హింసను అరికట్టుటకు కృషి చేస్తున్నది ప్రభుత్వమే కాకుండ సమాజంలో జీవిస్తున్న ప్రతి ఒక్కరిపై బాధ్యతా ఉన్నది జిల్లా లో చదువుతున్న బాలబాలికలకు అందరికీ మంచి ఆహ్లాదకరమైనటువంటి వాతావరణము పోషక పదార్థాలు కలిగిన ఆహారము శాస్త్ర సాంకేతిక కోరమైనటువంటి విద్యను బాల్య వివాహాలను బాలబాలికల అక్రమ రవాణాను అరికట్టవలసినటువంటి బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నది ఉచిత విద్యా హక్కు చట్టం లో వున్న సదుపాయాలు అమలు చేయాలని బడిఈడు పిల్లలు అందరూ బడిలో వుండాలని బాలల హక్కులను గౌరవించి బాల బాలికల అభివృద్ధికి కృషి చేయాలనీ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో బాలబాలికలు కోరడం జరిగింది. ఈ కార్యక్రమ లో సీడ్ ఎన్జీవో జిల్లా కోడినేటర్లు వి.అమరేశ్వర్ బి. రవికుమార్ పాల్గొన్నారు.



# దొంగతనం కసులో నిందితుడిని అరెస్టు

**( సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

గుమ్మడిదల పోలీస్ స్టేషన్:క్రైమ్ నంబర్: 189/2024, %ఖ/ం: 331(3), 305 దీమీ% కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.గుమ్మడిదల గ్రామంలో చిమ్ముల రవీందర్ రెడ్డి తండ్రి నారాయణ్ రెడ్డి ఇంట్లో తేది :03.11.2024 నాడు అందజ 12.30 గంటలకు ఇంటికి తాళం వేసి గుమ్మడిదల గ్రామం లోనే వారి బంధువుల వద్ద పూజ కు వెళ్ళి అందాజ మద్యానం 03.00 గంటలకు ఇంటికి తిరిగి రాగా వారి ఇంటికి ఉన్న తాళం ఎవరో గుర్తు తెలియని దొంగలు పగలగొట్టి బీరువ లోని బంగారు నగలు దొంగలించుకొని పోయినారు.ఇట్టి దొంగతనం కసులో సిఐ జిన్నారం- వి. సుధీర్ కుమార్, ఎస్ ఐ గుమ్మడిదల- యం. మహేశ్వర్ రెడ్డి, మున్యా నాయక్ %ఎ.జ%, కిశోర్ %ఎ.జ%, కిషోర్ %ూ.జ% టీమ్ గా ఏర్పడి సుమారు వారం రోజులు 150 %జజ ౧ం% కెమెరాల ద్వారా ఇట్టి కేసు ను ఛేదించారు దొంగలించిన వ్యక్తి వివరాలు హమీద్ సయ్యద్ ఏ అహ్మెద్ తండ్రి సయ్యద్ మహబూబ్, వయస్సు: 42 సం.లు, కులము: ముస్లిం, వృత్తి: కూలి, నివాసం: %ఎ. చీశీ%. 10-31, కాద్రి చమన్ రోడ్, ఛార్మినార్ హైదరాబాద్ హమీద్ సయ్యద్ అహ్మెద్ పగటి పూట తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనం చేస్తాడు, ఇతని పై తెలంగాణ లోని పలు జిల్లాలో సుమారు 150 నుండి 200 దొంగతనాల కేసు లు కలవు.పోలీసు వారికి దొరకాకుండా దొంగతనం చేసే సమయములో తాను వేసుకున్న బట్టలు తీసివేసి తన వెంట తెచ్చుకున్న వేరే బట్టలు వేసుకొని పోలీసు వారిని తప్పు తొవ్వ పట్టించడానికి ప్రయత్నం చేస్తాడు. పైన తెల్పిన నేరస్తుడి పైన జిల్లాల వారీగా నమోదైన నేరముల సంఖ్య హైదరాబాద్కమిషనరేట్-56సైబరాబాద్ కమిషనరేట్ రాచకొండ కమిషనరేట్-09 ఆదిలాబాద్ జిల్లా-10సంగారెడ్డి జిల్లా-07 నిజామాబాద్ జిల్లా-05 వరంగల్ జిల్లా-02సిద్దిపేట్ జిల్లా-01 మేదక్-01 కరీంనగర్-08




# అపరిచిత వ్యక్తుల పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలి..

కరీంనగర్ షీ టీం ఇంచార్జి ఇన్స్పెక్టర్ పి శ్రీలత,ఏఎస్ఐ టి విజయ మణి

**(తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్13 )**

కరీంనగర్ జిల్లా పట్టణ కేంద్రంలో బుధవారం కరీంనగర్ షీ టీం వారు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఉత్తర్వుల మేరకు షీ టీం ఇంచార్జి ఇన్స్పెక్టర్ పి శ్రీలత అధ్యక్షతన అలఫోన్సియ్య స్కూల్ జ్యోతి నగర్ లో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు.. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఇన్స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తుల పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి బెదిరింపులకి భయపడవద్దని విద్యార్థినులకు సోషల్ మీడియా వాడకం గురించి ,గర్ల్ చైల్డ్ ప్రొటెక్షన్ గురించి ఇంటర్నెట్ వాడుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డైల్ 100 యొక్క ప్రాముఖ్యత గురించి ఆపత్కర సమయంలో ఉమెన్స్ సేఫ్టీవింగ్ వారు రూపొందించిన టి సేఫ్ ఎలా ఉపయోగపడుతుందని,ఏదైనా ఆపద వచ్చినప్పుడు పోలీస్ ని సంప్రదించవచ్చని షీ టీం సేవలు ఎల్లప్పుడూ బాధితులకు అందుబాటులో ఉంటాయని వారు ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని పిర్యాదు చేసిన వారి వివరాలు అత్యంత గోప్యం గా ఉంచబడతాయని వారికి తెలియజేశారు... ఈ ప్రోగ్రాంలో షీ టీం యొక్క ఏఎస్ఐ టి విజయ మణి, షీ టీం సభ్యులు పాల్గొన్నారు..




# సుడా మాస్టర్ ప్లాన్ పై సమీక్ష సమావేశం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో ఉన్న సుడా (శాతవాహన అర్బన్ డెవలప్ మెంట్) కార్యాలయంలో 2041 సంవత్సరం వరకు పెరిగే జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించే మాస్టర్ ప్లాన్ తయారీపై స్టేక్ హోల్డర్స్ మీటింగ్ నిర్వహించారు.కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పేయి, సీపీఓ కోటేశ్వరరావు, డీటీ సీపీఓ ఆంజనేయులు పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా డీడీఎఫ్ కన్సల్టెన్సీ న్యూఢిల్లీ వారు 2041-మాస్టర్ ప్లాన్ పై ప్రజెంటేషన్ ఇచ్చారు.దీనిపై మార్పులు, చేర్పులకు వివిధ శాఖల నుంచి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.తుది మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి త్వరలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించనున్నట్లు పేర్కొన్నారు. రెసిడెన్షియల్, కమర్షియల్ , ఇండస్ట్రియల్ జోన్ల విభజన, నేషనల్ హైవే, జాతీయ రహదారి తదితర అంశాలపై చర్చించారు.సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..సూడా చైర్మన్ మాట్లాడుతూ కరీంనగర్ నగరం రోజురోజుకు విస్తరిస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కార్పొరేషన్ నుంచి గ్రేటర్ కరీంనగర్ దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. జనాభా పెరిగినప్పటికీ మౌలిక సదుపాయాల కల్పనలో 2041 వరకు అమలు చేసేలా సరికొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సుడా పరిధిలో కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు కొత్తపల్లి మున్సిపాలిటీ ఉండగా.. ఇప్పుడు కొత్తగా హుజురాబాద్, చొప్పదండి, జమ్మికుంట మున్సిపాలిటీలు, 147 గ్రామాలు వస్తాయన్నారు.దీనిపై త్వరలో పబ్లిక్ రిప్రజెంటివ్స్ తో సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కొత్తపల్లి, కరీంనగర్ మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.







# వివాహానికి ఆర్థిక సాయం అందజేత

కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన నారాయణ గారి లక్ష్మి మనమరాలైన అర్చన వివాహం సందర్భంగా 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం,అలాగే అదే గ్రామానికి చెందిన వరుడు,,,, ముయ్యడి రాధా రాములు దంపతుల కుమారుడైన ముయ్యడి యాదగిరి కి తన సొంత నిధుల నుండి10,000వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,పిఎన్జి యువసేన సభ్యులు ఉన్నారు,



# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి:

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 13**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో గల వార్డులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపాలిటీలోని జనకాపూర్ వార్డు మేకల వాడలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని వార్డులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. మురుగు కాలువలలో పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలని, వార్డులలో అంతర్గత రహదారుల పై చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ క్రమంలో వాడలోని కిరాణా దుకాణం ముందు ఉన్న చెత్త చెదారాన్ని పరిశీలించి సంబంధిత దుకాణం యజమానికి జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం....? పొంచి ఉన్న ప్రమాదం

## పట్టించుకోని అధికార యంత్రాంగం..?

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట కేంద్రలోని మంతన్ స్కూల్ ఆవరణ పక్కన ఉన్న విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ వద్ద చెట్ల తీగలు అల్లుకొని కొన్ని మూగ జీవాలతో పాటు విద్యుత్ సిబ్బందికి ప్రణ పాయం . అందుకే అక్కడ నుండి ఆ ట్రాన్స్ఫార్మర్ ముందుకు మార్చవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. అధికార యంత్రాంగం ప్రతి సంవత్సరం చెట్ల నరికివేత పేరిట వాటిని తొలగిస్తున్నామని చెప్తూనే ఉన్నారు . అయినా అక్కడ ఆక్కడ అవి దర్శనమిస్తూనే ఉన్నాయి దాంతో నిరంతరం పెద్ద శంకరంపేటలో సగం గ్రామలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుంది. రాత్రి వేళల్లో ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మత్తు చేయడానికి వెళ్లి విద్యుత్ సిబ్బందికి పలుమార్లు విద్యుత్ షాక్ తగిలి ప్రమాదానికి గురయ్యారని స్థానిక ప్రజలు తెలిపారు. వినియోగదారులు పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవు ఇకనైనా సంబంధిత అధికారులు పట్టించుకోని ట్రాన్స్ఫార్మర్ను రోడ్డు పక్కన పెట్టేలా చర్యలు తీసుకోవాలని వాళ్లు తెలిపారు. తక్షణమే పెరిగిన చెట్ల కొమ్మలు తీగలను తీసివేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు,






# చేనేత కార్మికుడి ఆత్మహత్య

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

రాష్ట్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వంనుంచి ఆదరణ కరువై నేతలన్నలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో ఓ వెలుగు వెలిగిన చేనేత రంగం నేడు ఆర్డర్లు లేక వెలవెలబోతున్నాయి. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరో నేత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జిల్లా కేంద్రంలోని ఎర్రం కొమ్రయ్య (55) అనే వ్యక్తి ఇంట్లో ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య కమల, ఇద్దరు కొడుకులు శ్రీకాంత్, సాయి కిరణ్, కూతురు వరలక్ష్మి ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# అల్లు ఆర్ట్స్ అకాడమీ సినిమా ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

గార్డ్ ప్రీమియర్ లీగ్ (జిపిఎల్) సినిమా దర్శకుడు జిఎం నాయుడు ఆహ్వానం మేరకు బుధవారం జూబ్లీహిల్స్ లోని రామానాయుడు స్టూడియోలో అల్లుఆర్ట్స్ అకాడమీ ప్రొడక్షన్ నెంబర్ 1, అల్లు లత ప్రజెంట్స్ గాడ్ ప్రీమియర్ లీగ్ సినిమాకి విశిష్ట అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ,కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని ముహూర్తం షార్ట్ కి కెమెరా స్విచ్ ఆన్ చేసి సినిమా యూనిట్ కి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కలిగినీడి ప్రసాద్, మండలి అనీల్, ఆడబాల షణ్ముఖ, పోలెబోయిన శ్రీనివాస్,గడ్డం వీర, సూర్య, పులగం సుబ్బు,శ్రీను బాలాజీ తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

## ప్రముఖ సంఘ సేవకులు

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివ్వంపేట ప్రతినిధి**

శివ్వంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో కుర్రాల స్వామి మరణించిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరమశించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మరియు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందినకొత్తపల్లి నర్సింలు మరణించిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాని పరామర్శించినా ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000వేల రూపాయలు ఆర్థిక సాయం మరియు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ మీ కుటుంబాలకు ఎల్లవేళలా పిల్లుట్ల గ్రామానికి ఏ ఆపద వచ్చిన నేనుంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల నాయకుడు చింత స్వామి, పిల్లుట్ల బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బుర్ర ఆంజనేయులుగౌడ్, పిల్లుట్ల వైస్ ప్రెసిడెంట్ పిల్లి శివకుమార్, మాజీ ప్రెసిడెంట్ బబ్బురి వెంకటేష్ ,బుర్ర పోచగౌడ్ ,పిల్లి శ్రీనివాస్ ,కృష్ణ, గులేగారి రాములు ,గుర్రాల శంకర్, గుర్రాల బాలేష్, కమ్మరి సురేష్, పిల్లుట్ల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డప్పు వెంకటేష్ ,దాసరి భూమయ్య, గుండ్రాతి భాష, బిఆర్ఎస్ కార్యకర్తలు మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# పాలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాల

## నూతన వివాహ జంటలను ధీవిస్తూ.. పలు కుటుంబాలను పరామర్శిస్తూ..!

## మండలం లో పాలేరు మాజి ఎంఎల్ఏ కంధాళ ఉపేందర్ రెడ్డి పర్యటన

## నూతన వివాహా జంటలను ధీవిస్తూ!!

**తెలుగు వెలుగు కూస్మంచి నవంబర్ 13**

మండల కేంద్రం లోని వాసవి భవన్ కళ్యాణ మండపం నందు నూతన వధూవరులు సిరి సిరికొండ మహేష్ స్వరూపాల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అటు తరువాత కోదాడ పట్టణం లో నాగు బండి కృష్ణమూర్తి కుమార్తె ఐశ్వర్య ,కృష్ణ దంపతుల వివాహమునకు హాజరై వధూవరులను అక్షింత లేసి ఆశీర్వదించారు.

**పలు కుటుంబాలకు పరామర్శ**

నేలకొండపల్లి మండల కేంద్రంలో ఇటీవల చనిపోయిన పిట్టల భద్రమ్మ దశ దిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.

అదేవిధంగా మల్లారపు నరసింహారావు తల్లి అయిన లక్ష్మీబాయి అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.

**తెలంగాణ ఉద్యమకారుడు కాసానికి పరామర్శ**

తెలంగాణ ఉద్యమకారుడు కాసాని నాగేశ్వరావు ఇటీవల గాయపడిన విషయాన్ని తెలుసుకున్న కంధాళ ఉపేందర్ రెడ్డి మండల కేంద్రం లోని వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి వెంట మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదిరెడ్డి ఉన్నారు.



# మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**నిర్మల్, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంల బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. 15వేల రూపాయల లంచం తీసుకుంటూ మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ షాకీర్ పట్టుపడ్డాడు. బిల్ కలెక్టర్ భరత్ సర్వీస్ బుక్ ఎంట్రీ కొరకు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. కాగా, మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు చేస్తుండటంతో ఉద్యోగ వర్గాల్లో కలవరం మొదలైంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# గ్రూప్-3 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**( తెలుగు వెలుగు కరీంనగర్ బ్యూరో నవంబర్ 13 )**

ఈ నెల 17, 18 తేదీల్లో జిల్లాలో గ్రూప్ 3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.గ్రూప్-3 పరీక్షకు విధులు కేటాయించిన అధికారులకు బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఆలస్యంగా వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని అధికారులను ఆదేశించారు. విధులు కేటాయించబడిన అధికారులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లు పరిశీలించాలని అన్నారు. పరీక్ష నిర్వహించే తేదీల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు తగు చర్య తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అభ్యర్థుల రద్దీని దృష్టిలో ఉంచుకొని బస్సుల సంఖ్యను పెంచాలని ఆర్టీసీకి సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. గుర్తింపు కార్డులను సరి చూసి అభ్యర్థులను పరీక్షకు అనుమతించాలన్నారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు పరీక్ష కేంద్రాల్లో తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్-3 పరీక్ష నిర్వహణ ప్రాంతీయ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, వరలక్ష్మి పాల్గొన్నారు.






# కూకట్పల్లి లో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బుధవారం కూకట్పల్లిలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా ఆయన కూకట్ పల్లి ఎన్.ఆర్.సి గార్డెన్స్ లో మూసాపేట్ వాస్తవ్యులు జిల్లా రాము ఆహ్వానం మేరకు వారి ఏకైక పుత్రిక ప్రవళిక వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అభినందించి, కలకాలం ఆనందంగా, ఆయురారోగ్యాలతో అందరికీ ఆదర్శంగా నిలవాలని వారు ఆశీర్వదించారు. అనంతరం కూకట్పల్లి వివిఆర్ ఫంక్షన్ హాల్ లో కూకట్పల్లికి చెందిన బిజెపి కార్యకర్త చెక్నారపు వేణు ఆహ్వానం మేరకు వారి కుమార్తె సాయి కృప అల్లుడు నరేష్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆశీర్వదించారు.



# నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులను చేపట్టండి కార్పొరేటర్ దొడ్ల...

## సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని శంషిగుడా లో నిర్మాణ పనులు పూర్తయిన నూతన సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేపట్టేటప్పుడు నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించాలని సూచించారు. రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, అలాగే మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. సీసీ రోడ్డు నిర్మించిన కార్పొరేటర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, రఘు, ప్రవీణ్, రామరాజు, సాయి కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ అరెస్టులను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆందోళన

**వికారాబాద్, నవంబర్ 13 తెలుగు వెలుగు:**



కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. నరేందర్ రెడ్డి వెంటనే విడుదల చేయాలని కోస్గిలో బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తప్పుడు కేసులతో ప్రశ్నించే గొంతులను అణిచివేయలేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడతు న్నదని ఆరోపించారు. ఆందోళనలు చేపట్టిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. బలవంతంగా వాహనాల్లో అక్కడ నుంచి తరలించారు. కాగా, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధైర్యం చెప్పారు. ఇవాళ ఉదయం హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కులో వాకింగ్ వెళ్లిన నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో పట్నం నరేందర్ రెడ్డికి కేటీఆర్ ఫోన్ చేశారు. అక్రమ అరెస్టుపై ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక నియంత విధానాలపై పార్టీ న్యాయపరంగా పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. నరేందర్ రెడ్డి సతీమణి శృతికి కూడా కేటీఆర్ కాల్ చేసి ధైర్యం చెప్పారు. మీ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ మొత్తం అండంగా ఉంటుందని తెలిపారు. నరేందర్ రెడ్డి అరెస్టుపై బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ కోర్టులో న్యాయపోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది : కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి అప్రజాస్వామిక చర్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో రైతుల తిరుగుబాటుతో రేవంత్ రెడ్డి కంగుతిన్నారని అన్నారు. ఆ డ్యామేజీ కంట్రోల్ కోసమే లగచర్లలో జరిగిన ఘటనను బీఆర్ఎస్ పార్టీకి ఆపాదించే కుట్రలో భాగంగానే తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. ప్రజలు సమస్యల్లో ఉన్నప్పుడు ప్రజల గొంతుకై ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యత అని పట్నం నరేందర్ రెడ్డి తెలిపారు. సమస్యలకు పరిష్కారం ఆలోచించకుండా ప్రతిపక్ష నాయకులను వేధించడం ప్రభుత్వ పనిగా మారిందని విమర్శించారు. ప్రభుత్వం బాధ్యత మరిచినప్పుడు ప్రతిపక్షం ప్రశ్నిస్తూనే ఉంటుందని.. అది తప్పా అని ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో సోమవారం అధికారులపై దాడి ఘటనపై ఆ అర్ధరాత్రి నుంచే పోలీస్ యాక్షన్ షురూ అయింది. అర్ధరాత్రి వేళ.. కరెంట్ సరఫరా నిలిపేసి.. ఇంటర్నెట్ సేవలు బంద్ చేసి.. ఇండ్ల తలుపులు బద్దలు కొడుతూ.. ఇల్లిల్లూ సోదాలు చేసి.. సుమారు 300 మంది పోలీసులు 55 మందిని పట్టుకొని బంధించారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విచారణ అనంతరం 16 మంది రైతులకు కోర్టుకు



రిమాండ్ చేశారు. వారికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వగా, పరిగి సబ్ జై లుకు తరలించారు. అలాగే బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ కేబీఆర్ పార్క్ వద్దకు వాకింగ్‌కు వచ్చిన పట్నం నరేందర్ రెడ్డిని కూడా అరెస్టు చేశారు. కాగా, నరేందర్ రెడ్డి అరెస్టుపై బీఆర్ఎస్ భగ్గుమంది. కొడంగల్ నియోజకవర్గవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేయాలని పిలుపునిచ్చింది.కామారెడ్డిలో... కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని అజమాబాద్ గ్రామంలో అదనపు కలెక్టర్ ఎదుట రైతులు ఆందోళనకు దిగారు. సన్న వడ్ల కొనుగోలులో సొసైటీ నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేశారు. గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ విక్టర్ ఎదుట రైతులు తమ సమస్యలను ప్రస్తావించారు. సొసైటీ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రైస్ మిల్లర్లు ధాన్యం కటింగ్ తీస్తుండడంతో తమకు ఆర్థిక నష్టం కలుగుతోందని, సొసైటీ అధికారులు సన్న వడ్ల కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం చూపిస్తున్నారని రైతులు పేర్కొన్నారు. తక్షణమే సొసైటీ విధానంలో మార్పులు చేసి ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.

# ఆదిలాబాద్ వెలిగిపోతోంది

### ఉద్యోగాల వేటలో సామాన్యుల అసామాన్య ప్రతిభ

### ఒకేసారి ఆరు ఉద్యోగాలు కొట్టేసిన యువతి నిఖిత

**ఆదిలాబాద్,నవంబర్13తెలుగు వెలుగు:**

ఇటీవలి కాలంలో ఆదిలాబాద్ జిల్లాల్లో పలువురు సర్కార్ కొలువులు సొంతం చేసుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని చిన్న బుగ్గారం చిన్న పల్లె నుంచి కూడా పలువురు యువతీ యువకులు ఈ ఏడాది సర్కార్ కొలువులు సొంతం చేసుకున్నారు. గతంలో ఈ గ్రామానికి చెందిన కొందరు జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపిక కావటం ఆ పల్లెని ఓ మలుపుతిప్పింది. వారిని ప్రేరణగా తీసుకున్న తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని పట్టుబట్టారు. ప్రస్తుతం ఈ గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందినవారి సంఖ్య అక్షరాలా 82 మందికి చేరింది. వీరంతా రెవెన్యూ, పోలీసు, విద్య, వైద్యం వంటి వివిధ శాఖల్లో ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జరిగిన పలు ప్రభుత్వ నియామకాల్లో ఆదిలాబాద్ జిల్లా తండాకు చెందిన ఓ యువతి ఏకంగా ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించింది. గురుకుల డీఎల్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకర్‌గా నిలిచింది. చిన్నబుగ్గారానికి చెందిన నిఖితకు చిన్నప్పటి నుంచి టీచింగ్ అంటే మహా ఇష్టం. ఎప్పటికైనా యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కావాలనేది ఆమె లక్ష్యం. దీంతో ప్రయత్నాలు ప్రారంభించింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఏడాది వ్యవధిలోనే ఏకంగా 5 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైంది. గతేడాది 2023 సెప్టెంబర్ నుంచి 2024 ఆగస్టు వరకు జరిగిన పలు ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమై.. పరీక్షలు రాసింద. రోజుకి 7 నుంచి 10 గంటల వరకు ష్టపడి చదివి అనుకున్నది సాధించింది. మొదట సోషల్ వెల్ఫేర్‌లో పీజీటీగా, ఆ తర్వాత టీజీటీ అనంతరం.. జేఎల్, డీఎల్, గ్రూప్ 4 పోస్టులకు వరుసగా ఎంపికైంది. తాజాగా టీఎస్పీఎస్సీ నిర్వహించిన జేఎల్ పరీక్షలోనూ సత్తా చాటింది. చిత్తశుద్ధితోప్రయత్నిస్తే పేదరికం అడ్డు కాదని నిఖిత నిరూపించింది. ÷ళిఘాలయ రాష్ట్రంలో వ్యవసాయ శాస్త్రవేత్తగా పనిచేసే ఇందల్‌కుమార్, హైదరాబాద్‌లోని నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ సెంటర్‌లో పనిచేసే భూగర్భ నిపుణులు డాక్టర్ లోహిత్‌కుమార్, ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ జైసింగ్ కూడా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వారే. ఏడాది కిందట ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లలో పరీక్ష రాసి ఇటీవల 6 ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన నిఖిత ఈ గ్రామానికి చెందిన యువతే. ఇక్కడ ఎంబీబీఎస్ విద్యనభ్యసిస్తున్నవారు, పీహెచ్‌డీ చేస్తున్న విద్యార్థులు కూడా ఉన్నారు.

# మరోమారు మహారాష్ట్ర ప్రచారంలో సీఎం రేవంత్

### ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొనే ఛాన్స్

**న్యూఢిల్లీ,నవంబర్13తెలుగు వెలుగు:**




రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో వున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోమారు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారు. అక్కడ కాంగ్రెస్ కూటమికి ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే ఓ మారు ప్రచయారం నిర్వహించారు. ఢిల్లీలోనే ఉన్న సిఎం బుధవారం రాత్రి మహారాష్ట్రకు చేరుకుంటారు. మంగళవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆయన హస్తిన పర్యటనకు బయలుదేరారు. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికలు, కుల గణన వంటి కీలక అంశాలపై కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరిగాయి. అనంతరం సీఎం రేవంత్ రాత్రి ఢిల్లీలోనే బస చేశారు. అనంరతం బుధవారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు బయలుదేరారు. మహారాష్ట్రలో ఇండియా కూటమి తరఫున ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో తన ప్రచారంలో ముందుకు తీసుకెళ్లిన రేవంత్ రెడ్డికి ఉన్న క్రేజ్‌ను ఉపయోగించుకునేందుకు మహాకూటమి నేతలు సిద్ధమయ్యారు. తెలంగాణ తరహాలో సక్సెస్ మంత్రం సిద్ధం చేయాలని మహా అఘాది నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచార వ్యూహాలు, అనుసరించాల్సిన విధివిధానాలను కూటమి నేతలకు వివరించనున్నారు. మహారాష్ట్రలో ర్యాలీలు, రోడ్లు, షోలు, కార్నర్ మీటింగ్‌లకు సంబంధించిన కార్యక్రమాలను నేతలకు సీఎం వివరించనున్నారు. అక్కడ ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొననున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. మహాకూటమి తరపున భారీ ర్యాలీలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లు ప్లాన్ చేస్తున్న తరుణంలో వచ్చే వారం సీఎం మరోసారి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# తిరుమలలో సామాన్యుల దర్శనం కోసం చర్యలు

### నేగుగా కౌంటర్ల వద్ద టోకెన్లు ఇచ్చేలా నిర్ణయం

**తిరుమల,నవంబర్13తెలుగు వెలుగు:**

తిరుమలలో భక్తులకు సులభ దర్శనం కోసం అధికారులు కృషి చేస్తున్నారు. దర్శనం కోసం నేరుగా వచ్చే భక్తులకు వేంకటేశ్వరుడి దర్శన టికెట్ల కేటాయింపు పక్రియను మరింత సులభతరం చేసినట్లు టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. గోకులం సమావేశ మందిరం వెనుక వైపు దర్శన టికెట్ల నూతన కౌంటర్ ను ఆయన బుధవారం ఉదయం ప్రారంభించారు. కౌంటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వయంగా యాత్రికుల వద్ద వివరాలు తీసుకుని మొదటి టికెట్ ను కేటాయించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో మిడియాతో మాట్లాడుతూ ?. గతంలో ఉన్న వేంకటేశ్వరుడి కౌంటర్ క్యూలైన్లలో వర్షం పడినప్పుడు యాత్రికులు ఇబ్బంది పడటాన్ని గుర్తించి ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టికెట్లు పొందవచ్చని పేర్కొన్నారు. రోజుకు 900 టికెట్లను ఆఫ్ లైన్ ద్వారా కేటాయిస్తున్నట్లు తెలిపారు. గతంలో టికెట్ కేటాయింపునకు మూడు నుండి నాలుగు నిమిషాల సమయం పట్టేదనీ, ప్రస్తుతం ఒక నిమిషంలో టికెట్ కేటాయించేలా అప్లికేషన్ లో మార్పులు చేసినట్లు వెల్లడించారు. ఐదు కౌంటర్ల ద్వారా యాత్రికులు సులభతరంగా టికెట్లు కొనుగోలు చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఇ సత్య నారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, ఏఈవో కఅష్ణయ్య, ఇతర అధికారులు పాల్గన్నారు.



# పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్

**హైదరాబాద్,నవంబర్13తెలుగు వెలుగు:**

భారాస నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. అనంతరం న్యాయస్థానం అతనికి ఈనెల 27 వరకు రిమాండ్ విధించింది. దీంతో నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించనున్నారు. లగచర్ల ఘటనలో మంగళవారం 16 మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసుల.. బుధవారం మరో నలుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన నిందితుడు సురేశ్ సోదరుడితో పాటు మరో ముగ్గురు ఉన్నారు.



# సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన

### రేవంత్ భరత్ పట్టడం ఖాయం

### వారి అల్లుళ్ల ప్రయోజనాల కోసం ఫార్మా విలేజ్‌లు

### ఫార్ములా వన్ గురించి కనీస నాలెడ్జ్ కూడా లేదు

### రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 13 (ఆర్ఎన్):**



సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్ విధానాల వల్ల రాష్ట్రంలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి.. సీఎం రేవంత్ కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ విధానాల వలనే లగచర్ల ఘటన జరిగిందన్నారు. కొడంగల్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి భరతం పడుతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిది అరెస్ట్ కాదు.. కిడ్నాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సీఎం సొంత అల్లుడు సత్యనారాయణరెడ్డికి చెందిన ఫార్మా కంపెనీ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం అల్లుడు సత్యనారాయణరెడ్డి, అన్న శరత్‌ల ఫార్మా కంపెనీలను విస్తరించటం కోసం ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. తన ఏడు ఎకరాల భూమి పోతుందనే కలెక్టర్‌ను సురేష్ అడిగాడని.. సురేష్ అనే వ్యక్తి.. బరాబర్ బీఆర్ఎస్ నాయకుడే అని స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ .. వాడో పిచ్చోడు.. ఫార్ములా వన్ ఈ రేసు గురించి ఆయనకేం తెలుసు. నిఘా వ్యవస్థ వైఫల్యం వలనే లగచర్ల ఘటన.. కలెక్టర్ గన్ మెన్లు ఎక్కడ. ప్రభుత్వ కుట్రకు పోలీస్ ఉన్నతాధికారుల బలికావద్దు. కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సురేష్ పద్ధతిగా.. మర్యాదగా చెప్పే తప్పా. సొంత పార్టీ కార్యకర్తలతో మా నేతలు మాట్లాడితే తప్పా. సురేష్ మమల్ని కలవటం తప్పు అయితే.. రాహుల్ గాంధీ రోజూ తిట్టే అదానీని రేవంత్ కలవటం కూడా తప్పే. హైకోర్టులో పిటిషన్లు వేసి ప్రభుత్వం జడ్జిలను కూడా తప్పుదోవ పట్టిస్తుంది. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు.. ఇందిరా గాంధీ ఎమర్జన్సీ పాలన. రేవంత్ పిచ్చి నిర్ణయాల వలనే కొడంగల్ రగులుతోంది. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్.. మహారాష్ట్రకు మూటలు మోస్తున్నాడు. రైతులు అక్రమ అరెస్టులు జరుగుతుంటే సీఎం ఎక్కడ. షోలాపూర్ చౌరాస్తాలో నిలబడినా.. రేవంత్‌ను ఎవరూ గుర్తుపట్టరు" అంటూ వ్యాఖ్యలు చేశారు. కనీసం సతీమణికి కూడా సమాచారం ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తీవ్రవాదుల మాదిరి రైతులను పొలాల వెంబడి తరుముతున్నారన్నారు. ఫార్మా విలేజ్ వలన వచ్చే లాభమేంటో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర పెద్దలను తాను కలవటం తప్పు అయితే.. సీఎం గవర్నర్‌ను కలవటం కూడా తప్పే అని అన్నారు. కొడంగల్ రైతులు ఆరేడు నెలలుగా రగులుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా.. పట్టించుకోలేదని మండిపడ్డారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి అనలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు అని చెప్పి.. మళ్ళీ యూటర్న్ ఎందుకు తీసుకున్నారని నిలదీశారు. హైదరాబాద్ భవిష్యత్తు కోసమే ఫార్మా సిటీ నిర్ణయం తీసుకున్నామని మాజీ మంత్రి చెప్పారు. అయితే సీఎం సొంత అల్లుడు సత్యనారాయణ రెడ్డి మాక్స్ బీఎన్ ఫార్మా కంపెనీ విస్తరణ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు వెళ్ళని రేవంత్.. మెడికవర్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి మాత్రం వెళ్తారన్నారు. తనపై దాడి జరగలేదని స్వయంగా కలెక్టర్ చెప్తుంటే.. ఐజీ దాడి జరిగిందంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# తెలంగాణలో ఇంత దారుణమైన దాడులు చూడలేదు

### గాయపడ్డ అధికారులను పరామర్శించిన మంత్రులు

**హైదరాబాద్,నవంబర్13తెలుగు వెలుగు:**

వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ చరిత్రలో అధికారులపై ఇంత దారుణమైన దాడులు ఎన్నడూ జరగలేదని.. ఇది కుట్రతో జరిగిన దాడి అని సీరియస్ అయ్యారు. అధికారులపై దాడి తెలంగాణ సంస్కృతి కాదని అన్నారు. లగచర్ల గ్రామస్తుల దాడిలో గాయపడ్డ కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట్ రెడ్డిని ఎల్బీ నగర్ ఆర్కేఆర్ ఎన్ క్లేవ్‌లోని శ్రీహర్ష నిలయంలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో ఇంత దారుణమైన దాడులు ఎన్నడూ జరగలేదని అన్నారు. అధికారులపై దాడి విధానాన్ని బీఆర్ఎస్, ఆ పార్టీ నాయకులు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఏనాడు అధికారులపై ఇలాంటి కుట్రలు కానీ.. దాడులు కానీ చేయలేదని గుర్తు చేశారు. దాడుల సంస్కృతిని ప్రోత్సహిస్తోన్న బీఆర్ఎస్ నేతలపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. భవిష్యత్?లో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు నిజంగానే అన్యాయం జరిగే అవకాశం ఉంటే ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు వెళ్ళాలని.. అంతేకానీ ఇలా అధికారులపై దాడులకు పాల్పడటం సమంజసం కాదని హితవు పలికారు.

# కొడంగల్ అభివృద్ధికి మోకాలడ్డు

### లగచర్లలో దాడి వెనక కుట్ర

### సిఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి

**వికారాబాద్,నవంబర్13తెలుగు వెలుగు:**

లగచర్ల ఘటన దురదృష్టకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు, కొండగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. 50 సంవత్సరాలుగా వెనకబడిన కొండగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీఎం పరితపిస్తుంటే బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు అడ్డుపడుతున్నారని తిరుపతి రెడ్డి ఆరోపించారు. నియోజకవర్గం అభివృద్ధి కాకుండా ఆ పార్టీ నేతలంతా శాయశక్తులా పని చేస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది చిల్లర, మల్లర మూకలను రప్పించి అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని తిరుపతి రెడ్డి ధ్వజమెత్తారు. కొడంగల్ నియోజకవర్గాన్ని ఇప్పుడు అభివృద్ధి చేసుకోకపోతే జీవితంలో ఎప్పటికీ అభివృద్ధి చేసుకోలేమని తిరుపతి రెడ్డి చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై మె?న్న జరిగిన దాడిలో ఎంత మంది ఉన్నారో వారందరిపై విచారణ జరిపి కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు కోల్పోతున్న రైతులు పరిహారం కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్ లేదా తమకు చెప్పుకోవాలని కోరారు. అల్లరి మూకలతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే నష్టపోయేది కొడంగల్ ప్రజలేనని ఆయన ఉద్ఘాటించారు. ఇప్పుడు వచ్చిన అవకాశం మళ్లీమళ్లీ రాదని తెలిపారు. కేటీఆర్, హరీశ్ రావు, నరేందర్ రెడ్డిలు అమాయక యవతను మద్యానికి బానిసలుగా చేశారని, వారిని రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తున్నారని తిరుపతి రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మోసపూరిత మాటలు నమ్మి యువకులు మోసపోవద్దని ఆయన హెచ్చరించారు. గొడవలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రైతులను ఒప్పించి, మెప్పించి, వాళ్ల అంగీకారంతో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తామని తిరుపతి రెడ్డి తేల్చి చెప్పారు.





# జమ్ముకశ్మీర్ పెరుగుతున్న ఉగ్ర కార్యకలాపాలు

**స్థానికుల నుంచి సహకారం అందుతుందని సైనికుల అంచనా**

**భద్రత కట్టుదిట్టం చేసిన అధికారులు**

**జమ్ముకశ్మీర్, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

జమ్మూ కశ్మీర్‌లో విదేశీ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాలతో పాటు రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించే పద్ధతుల్లో సైతం మార్పులు కనిపిస్తున్నది. సరిహద్దుల్లోకి చొరబడడం మాని అంతర్గత ప్రాంతాల్లో దాక్కొని దాడులకు తెగబడుతున్నారు. ఉగ్రవాదులకు స్థానికంగా తక్కువ మంది మాత్రమే సహకారం అందిస్తున్నట్లుగా సైన్యం వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో 119 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారని నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో 79 మంది పీర్ పంజాల్‌లో ఉన్నారు. 18 మంది స్థానికులు, 61 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నట్లు అంచనా. పీర్ పంజాల్‌కు దక్షిణాన 40 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇందులో 34 మంది పాకిస్థానీలు కాగా.. ఆరుగురు స్థానిక ఉగ్రవాదులు ఉన్నారు. సమాచారం మేరకు.. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 25 ఉగ్రవాద ఘటనలు రికార్డయ్యాయి. ఈ ఘటనల్లో 24 మంది జవాన్లు అమరులయ్యారు. గతేడాది ఈ సంఖ్య 27గా ఉన్నది. ఈ ఏడాది 61 మంది ఉగ్రవాదులు హతమవగా.. ఇందులో ఇంటీరియర్‌లో 45 మంది.. నియంత్రణ రేఖ వద్ద 16 మంది మరణించారు. ఇందులో 21 మంది పాక్ ఉగ్రవాదులు ఉన్నారు. ఇక నార్తర్న్ కమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్ర కుమార్ వైట్ నైట్ కార్ప్స్‌ని సందర్శించారు. సైనిక సన్నద్ధతపై సమీక్షించారు. అప్రమత్తంగా ఉంటూ ఉగ్రవాదుల కోసం ఆపరేషన్ ముమ్మరం చేయాలని భద్రతా బలగాలను ఆదేశించారు. ఉగ్రవాదుల ఆచూకీ కోసం సైన్యం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తూ వస్తోన్నది. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో వృత్తి నైపుణ్యం, అప్రమత్తత పాటించాలని నార్తర్న్ కమాండ్ చీఫ్ ఆర్మీని కోరినట్లు ఆర్మీ సోషల్ మీడియా ద్వారా పేర్కొంది. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా.. ఆదివారం కిష్త్వార్‌లోని కేశ్వాన్ అడవుల్లో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన జేసీఓ రాకేశ్‌కుమార్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. అలాగే, మరో ముగ్గురు సైనికులు గాయపడ్డారు.



# కోల్‌కతాలో భారీ అగ్ని ప్రమాదం

**కోల్‌కతా, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని సంధ్యా బజార్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, ఫైర్ ఫైటర్స్ ఫైరింజన్‌ల సాయంతో మంటలను అర్పుతున్నారు. మంటలను ఆర్పేందుకు మొత్తం ఆరు ఫైరింజన్‌లను వినియోగిస్తున్నారు. సంధ్యాబజార్‌లో వరుసగా దుకాణ సముదాయాలు ఉంటాయని, ఒక దుకాణంలో చెలరేగిన మంటలు క్రమంగా పక్కనున్న దుకాణాలకు విస్తరించాయని స్థానిక అధికారులు తెలిపారు. ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణమై ఉంటుందని చెప్పారు. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పుతున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.



# జార్ఖండ్‌లో తొలిదశ ఎన్నికలు పూర్తి

**మధ్యాహ్నం 3 వరకు 59.28 శాతం పోలింగ్**

**రాంచీ,నవంబర్13తెలుగు వెలుగు:**

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తొలిదశ పోలింగ్ ప్రశాంతంగా సాగింతోంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 59.28 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఇసి సమాచారం ప్రకారం.. సరాయికేలా-ఖర్సావాలో అత్యధికంగా 66.38 శాతం పోలింగ్‌తో ముందంజలో ఉండగా, లోహర్‌దాగా, సిమ్‌డేగా నియోజకవర్గాలు వరుసగా 65.99శాతం, 64.31శాతాలలో రెండవ స్థానంలో కొనసాగుతున్నాయి. రాంచీలో అత్యల్పంగా 53శాతం ఓటింగ్ నమోదైనట్లు ఇసి పేర్కొంది.÷రిలిదశలో ప్రముఖ క్రికెట్ ప్లేయర్ ఎం.ఎస్.ధోనీ రాంచీలో తన ఓటు హక్కుని వినియోగించుకున్నారు. పోలింగ్ కొనసాగుతోందని, డ్రోన్లతో భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. జార్ఖండ్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి 46.25 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల కమిషన్ (ఇసి) ప్రకటించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఆయన భార్య కల్పనా సోరెన్‌లు రాంచీలో తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు జార్ఖండ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని హేమంత్ సోరెన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుమ్లా నియోజకవర్గం 52.11 శాతం పోలింగ్‌తో ముందంజలో కొనసాగుతుండగా, లోహర్‌దాగా, ఖుంటిలు వరుసగా 51.53 శాతం, 51.37 శాతం పోలింగ్‌తో రెండవ స్థానంలో కొనసాగుతున్నట్లు ఇసి తెలిపింది. రాష్ట్ర రాజధాని రాంచీలో మధ్యాహ్నం సమయానికి అత్యల్పంగా 40.98శాతం పోలింగ్ మాత్రమే నమోదైందని పేర్కొంది. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ సీట్లలో 43 స్థానాలకు నేడు తొలిదశలో ఓటింగ్ కొనసాగుతోంది. మరో 38 స్థానాలకు నవంబర్ 20న రెండవ దశలో పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్‌కు అనుమతించారు. కొన్ని బూత్‌ల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగనుంది. భద్రత కోసం 200కుపైగా కంపెనీల భద్రత దళాలను మోహరించారు. బుధవారం దేశవ్యాప్తంగా మరో 31 అసెంబ్లీ స్థానాలు, కేరళలో వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తొమ్మిది, రాజస్థాన్‌లో ఏడు, పశ్చిమ బెంగాల్‌లో ఆరు, అస్సాంలో ఐదు, బీహార్, పంజాబ్‌ల్లో నాలుగేసి స్థానాలు, కర్ణాటకలో మూడు, కేరళ, మధ్యప్రదేశ్‌ల్లో రెండేసి స్థానాలకు, ఛత్తీస్‌గఢ్, గుజరాజ్, మేఘాలయలో ఒకొక్క స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు.



# అవినీతి వ్యవహారాల్లో కేంద్రం స్పందించేనా

**బిజెపి చిత్తశుద్ధి నిరూపించుకునేనా**

**అమృత్ టెండర్లతో సహా కాలేశ్వరంపైనా విచారించగలదా**

**న్యూఢిల్లీ,నవంబర్13తెలుగు వెలుగు:**

అవినీతి వ్యవహారాల్లో కేంద్రం ఎప్పుడూ నిజాయితీగా వ్యవహరించడం లేదు. అవినీతి వచ్చిన సందర్భాల్లో విచారణలు జరగడం లేదు. అవినీతి నేతలను నిలదీయడం లేదు. కేసులు కూడా తెమలడం లేదు. కేవలం ఇడి, సిబిఐలు దాడులు చేయడం, జైళ్లకు పంపడం, విచారణలు సాగడం, బెయిళ్లు రావడం షరామామూలుగా మారింది. ఈ క్రమంలో దేశంలో రాజకీయ నేతలకు కేసుల భయం లేకుండా పోయింది. బిఆర్‌ఎస్ నేతల అవినీతి, జగన్ అవినీతిపైనా చర్యలు లేవు. ఇప్పుడు రేవంత్‌పైనా కెటిఆర్ ఆరోపణలు చేస్తున్నారు. అవినీతికి పాల్పడుతున్నారని, కాంగ్రెస్ కోసం ఎన్నికల ఖర్చును పంపుతున్నారని, రాహుల్‌కు కప్పం కడుతున్నారని ప్రధానంగా బిజెపి కూడా ఆరోపిస్తోంది. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఢిల్లీ వేదికగా ఆరోపణలు చేయడం వెనక కాంగ్రెస్‌ను దెబ్బకొట్టడం ద్వారా బిజెపికి మేలు చేస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. ఇటీవలే మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన పథకాలపైన మాట్లాడి అక్కడి ఓటర్లను ప్రభావింత చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్ ఢిల్లీ వెళ్లి మరీ కాంగ్రెస్ సర్కార్ ను, రేవంత్ తీరును గట్టిగా విమర్శిస్తూ మాట్లాడటం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే అమృత్ పథకంలో అవినీతికి తెరలేపారని చెప్పే ప్రయత్నం చేయడం, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు, ఏకంగా రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మా కంపెనీకి తన స్వంత అల్లుడి కోసం భూములు కట్టబెడుతున్నారని అందులో భాగంగా అక్కడి ప్రజలు తిరగబడ్డారని ఢిల్లీ పర్యటనలో చెప్పే ప్రయత్నం చేశారు. అటు బీజేపీకి- ఇటు బీఆర్ఎస్ కు ఉమ్మడి శత్రువు కాంగ్రెస్. ఈ నేపథ్యంలో కేటీఆర్ కామెంట్స్ ఎంతో కొంత బీజేపీకి లాభం చేకూర్చే అంశం అనే చెప్పాలి. ఇదంతా బిజెపితో కలిసి ప్లాన్ చేశారని రాజకీయంగా చర్చ సాగుతోంది. ఇది ఆ రెండు పార్టీల వ్యూహంలో భాగమా.. లేక తనపై ఆరోపణలు చేసినందుకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారా అన్నది మాత్రం ఇప్పటికిప్పుడు చెప్పలేకపోయినా రానున్న రోజుల్లో బీజేపీ- బీఆర్ఎస్ దోస్తానా బయటపడనుంది. ప్రస్తుతం కేటీఆర్ ఢిల్లీ యాత్ర మాత్రం రాజకీయ వర్గాల్లో తీవ్రమైన చర్చకు దారి తీసిందనడంలో మాత్రం ఎలాంటి సందేహం లేదు. తెలంగాణలో జరిగిన అమృత టెండర్ల స్కాంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కి తెలంగాణ ఏటీఎంలా మారిందని ఆరోపించిన ఆయన... తెలంగాణలో జరుగుతున్న అవినీతిపైన స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతి గురించి మహారాష్ట్ర ఎన్నికల్లో మాట్లాడడం కాదని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్ఆర్ టాక్స్ ఆరోపణలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆధారాలతో సహా తెలంగాణ అమృత్ టెండర్లలో అవినీతిపైన ఫిర్యాదు చేశామని ప్రధానమంత్రి స్పందిస్తారో లేదో చూడాల్సి ఉంది. నరేంద్ర మోడీ, బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలు నిజమే అయితే అమృత్ టెండర్లలలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇది బిజెపి చిత్తశుద్ధికి ఒక పరీక్ష అని గుర్తించాలి. అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి, మంత్రుల కుటుంబ సభ్యులకు టెండర్లు ఇచ్చారని కేటీఆర్ ఆరోపణ. రూ. 8888 కోట్లపైగా టెండర్లు ప్రభుత్వం పిలిచిందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ అవినీతిపై చర్యలకు దిగితే గతంలో కాళేశ్వరం ఎటిఎం అన్న ప్రధాని మోడీ బిఆర్‌ఎస్‌పైనా చర్యలు తసీఉకోవాల్సి ఉంటుంది. ఇది బిజెపి చేస్తేనే చిత్తశుద్దిగా కేంద్రం వ్యవహరించినట్లుగా చూడాలి. లేకుంటే లోపాయకారి వ్యవహారం ఉన్నట్లే. తెలంగాణలో జరుగుతున్న అనేక అవినీతి కార్యక్రమాలపై ఎండగడ తామన్న బిజెపికి ఇదో మంచి అవకాశం. ఎలాంటి అర్హతలు లేకున్నా టెండర్లు కట్టబెట్టారంటున్నారు కేటీఆర్. ఇందుకోసం అన్ని అర్హతలు ఉన్న ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీ ఉపయోగించారన్నారు. కానీ టెండర్లు గెలుచుకున్న కంపెనీ కేవలం 20 శాతం పనులనే చేస్తుందన్నారు. మిగిలింది అంతా కేవలం రెండు కోట్ల రూపాయల వార్షిక లాభం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీకీ ఇచ్చారని అంటున్నారు. ఈ మేరకు ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజికి సమాచారం ఇచ్చారన్నారు. అమృత్ టెండర్లపైన కేంద్రమంత్రి మనోహర్‌లాల్ కట్టర్ ఫిర్యాదు చేసినప్పుడు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు కేటీఆర్. తనపై ఎలాంటి కేసు పెట్టుకున్నా, విచారణలు చేసుకున్నా భయం లేదంటున్న కేటీఆర్ తనపై వచ్చిన ఆరోపణలపైనా విచారణ కోరాలి. తాను సుద్దపూసనని చెప్పడం సరికాదు.



# మరోమారు మోడీ విదేశీ పర్యటన

**17 ఏళ్ల తరవాత తొలిసారిగా నైజీరియాకు ప్రధాని**

**16 నుంచి 21 వరకు వివిధ దేశాల్లో మోడీ పర్యటనలు**

**న్యూఢిల్లీ,నవంబర్13తెలుగు వెలుగు:**

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు ఖండాల్లో మూడు దేశాలు పర్యటించనున్నారు. నవంబర్ 16 నుంచి 21 వరకు ఆయన ఆఫ్రికా ఖండంలోని నైజీరియాతో పాటు దక్షిణ అమెరికా ఖండంలోని బ్రెజిల్, గయానా దేశాలను సందర్శించనున్నారు. గ్లోబల్ సౌత్ నినాదంతో ప్రపంచం లోని దక్షిణ దిక్కున ఉన్న దేశాల గళాన్ని బలంగా వినిపిస్తున్న ప్రధాని మోదీకి ఈ మూడు దేశాల పర్యటన వ్యూహాత్మక ప్రాధాన్యతగా మారింది. ఆయా దేశాలతోనే కాదు, ఆ ఖండాలతోనే సంబంధాలను మరింత మెరుగుపరుచుకోవడంలో ఈ పర్యటన కీలకంగా మారనుంది. ప్రధాని నరేంద్ర మోదీ రెండు ఖండాల పర్యటన వివిధ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ వేదికపై భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాలతో పాటు కరేబియన్ దీవుల్లో దేశాలతో భారత బంధం మరింత దృఢోపేతం కానుంది.ప్రధాని మోదీ నైజీరియా పర్యటన విశేషాలను గమనిస్తే.. 17 ఏళ్ల తర్వాత భారత ప్రధాని తొలిసారిగా నైజీరియాలో పర్యటిస్తున్నారు. ఆ దేశ అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధాని మోడీ, నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు మధ్య వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. ఇవి రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించడం, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో దోహదపడతాయి. భారత్, నైజీరియా దేశాలు 2007 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇందులో భాగంగా ఆర్థిక, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారం అందించే ఒప్పందాలు కూడా ఉన్నాయి. దాదాపు 200 భారతీయ కంపెనీలు నైజీరియాలో ఇప్పటికే 27 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టాయి. ప్రధాని మోదీ ఇక్కడ భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మోదీ పర్యటన రెండు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. నవంబర్ 18, 19 తేదీల్లో బ్రెజిల్‌లోని రియోడిజనీరో నగరంలో జరగనున్న జి20 సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. గతేడాది జీ-20 సదస్సును భారత్ విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆ సదస్సుకు బ్రెజిల్ వేదికైంది. ప్రస్తుతం బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో పాటు భారతదేశం కూడా ఉ20 ట్రోకాలో భాగంగా ఉంది. ఈ సమ్మిట్‌లో ప్రధాని మోదీ ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన వివిధ అంశాలపై భారతదేశ వైఖరిని వ్యక్తపరుస్తారు. భారతదేశంలో ఉ20 న్యూఢిల్లీ లీడర్స్ స్టేట్‌మెంట్ ఫలితాలను కూడా సమీక్షిస్తారు. అంతే కాకుండా జి-20లో పాల్గొనేందుకు వచ్చిన పలువురు ప్రపంచ నేతలతో కూడా ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు. 1968 తర్వాత భారత ప్రధాని గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడంతో ప్రధాని మోదీ గయానా పర్యటన చారిత్రక సందర్భంగా మారింది. గయానా అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. గయానాలో వలస పాలకుల కారణంగా భారత సంతతి ప్రజలు శతాబ్దాల క్రితమే వెళ్లి స్థిరపడ్డారు. అక్కడి జనాభాలో 31 శాతం హిందువులు ఉన్నారు. 2023లో ప్రెసిడెంట్ అలీ ఇండోర్‌లో జరిగిన 17వ ప్రవాసీ భారతీయ దివస్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రవాసీ భారతీయ సమ్మాన్‌తో ఆయన్ను సన్మానించారు. గయానాలో భారత ప్రధాని మోదీ, ఆ దేశాధ్యక్షుడు అలీ, ఇతర సీనియర్ నాయకులతో కీలక చర్చలు జరుపుతారు. అలాగే గయానీస్ పార్లమెంటును ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. భారతీయ ప్రవాసుల ప్రధాన సమావేశంలో కూడా ప్రధాని పాల్గొంటారు. ప్రధాన మంత్రి ఇక్కడ జరిగే రెండవ అంఖీఎఅక్షఓ-ఇండియా సమ్మిట్‌లో కూడా పాల్గొంటారు. అంఖీఎఅక్షఓ సభ్యదేశాల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తారు. ఇది కరేబియన్ ప్రాంతంతో భారతదేశ స్నేహబంధాన్ని మరింతగా బలోపేతం చేయనుంది.



# లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెండ్‌గా పట్టుబడిన అధికారి

**లక్నో, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

లంచం తీసుకుంటూ అధికారులు ఓ అధికారి చిక్కిన సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో ఈ సంఘటన జరిగింది. మదర్సా మంజురియా అక్తరుల్ ఉలూమ్‌కు చెందిన ఆరిష్, రాజ్‌పురా నుంచి వసుంధర గ్రామానికి మదర్సాను తరలించేందుకు మైనారిటీ సంక్షేమ శాఖకు దరఖాస్తు చేశాడు. వక్ఫ్ సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ ఆసిఫ్ ఆ ఫైల్‌ను ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉంచాడు. ఉన్నతాధికారుల వద్దకు ఆ ఫైల్ పంపేందుకు లక్ష లంచం డిమాండ్ చేశాడు. కాగా, ఒకేసారి అంత డబ్బు ఇవ్వలేనని ఆరిష్ తెలిపాడు. దీంతో వాయిదాల్లో లంచాన్ని చెల్లించాలని అధికారి ఆసిఫ్ చెప్పాడు. అయితే విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌ను ఆరిష్ ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో అధికారి ఆసిఫ్‌ను ట్రాప్ చేశారు. తొలి వాయిదా లంచం కింద రూ.18,000 తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు. అతడిపై కేసు నమోదు చేసి జైలుకు తరలించారు.



# మణిపూర్‌లో చల్లారని హింస

**మరోమారు కర్ఫ్యూ విధించిన అధికారులు**

**ఇంఫాల్,నవంబర్13తెలుగు వెలుగు:**

మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాదిగా మణిపూర్ ఆందోళనలు కొలిక్కి రావడం లేదు. ఈ క్రమంలో తాజా ఘటనల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించినట్లు అధికారులు తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని, భద్రతా అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 11 మంది సాయుధ గ్రూపు సభ్యులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తర్వాత, ఇంఫాల్‌లోయలో పలు ప్రాంతాల్లో హింసాకాండ చెలరేగిందని, ఇరు వర్గాలకు చెందిన సాయుధ సమూహాలు ఎదురు కాల్పులకు పాల్పడ్డాయని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఇంఫాల్ పశ్చిమ, ఇంఫాల్ తూర్పు జిల్లాల్లో వివిధ గ్రామాల నుండి హింసాత్మక ఘర్షణలు నమోదయ్యాయని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. అదే సమయంలో తప్పిపోయిన వ్యక్తుల జాడ కోసం ఆపరేషన్ ప్రారంభించినట్లు పేర్కొంది. ఎన్‌కౌటర్‌లో మరణించినవారంతా కుకీ తెగకు చెందినవారని స్థానిక మీడియా వెల్లడించింది. కుకీల హత్యకు నిరసనగా కొండిపాంతాల్లోని ఆ తెగ మెజారిటీగా ఉండే ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు బంద్‌కు పిలుపునిచ్చింది.



# కేసీఆర్ ఫార్మాసిటీపై ముందు చూపుతో వ్యవహరించారు

## నివాసాలు లేని చోట డిజైన్ చేశారు

## హైదరాబాద్‌లోనే 40శాతం భారత దేశంలో బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,నవంబర్ 13 తెలుగు వెలుగు:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫార్మా సిటీ ఏర్పాటు విషయంలో ఎంతో ముందు చూపుతో వ్యవహరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ముచ్చర్లలో ఫార్మా పార్క్ పెట్టి అక్కడ నివాసాలు రాకుండా, 50 ఏళ్ల పాటు ఎలాంటి సమస్య లేకుండా ఫార్మా సిటీని డిజైన్ చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఫార్మా స్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగంలో మన హైదరాబాద్ లో ఐడీపీఎల్‌ను అప్పటి ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. ఐడీపీఎల్ సంస్థ ఎంతో మందికి గొప్ప వాళ్లను తయారు చేసింది. రెడ్డి ల్యాబ్ ఓనర్ సహా చాలా మంది ఐడీపీఎల్ నుంచి వచ్చారు. 40 శాతం భారత దేశంలో బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి హైదరాబాద్‌లోనే జరుగుతుందని గర్వంగా చెబుతున్నా. కరోనా సమయంలో పారాసిటామల్ టాబ్లెట్స్ కావాలని అమెరికా అధ్యక్షుడు కూడా అడిగారని కేటీఆర్ గుర్తు చేశారు. హైదరాబాద్ ఫార్మా స్యూటికల్ రంగంలో లీడర్‌గా తయారైంది. దాన్ని మరింత పెంచాలని కేసీఆర్ నిర్ణయించారు. అదే విధంగా తెలంగాణను ఫార్మా రంగంలో రారాజు చేసేందుకు కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ఫార్మాసిటీ ప్లాన్ చేశారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే మనం పంచాయితీలు పెట్టుకోకుండా తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాలని కేసీఆర్ మాకు చెప్పారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలోనే చైనాలో జరిగిన వరల్డ్ ఎకానమీ ఫోరమ్ సమావేశానికి కేసీఆర్ వెళ్లారు. చైనా ప్రపంచానికి తయారీ రంగంలో లీడర్ ఎట్ల అయిందని కేసీఆర్ రెండు రోజులు అక్కడే ఉండి పరిశీలించారు. ఒకే చోట



70 వేల ఎకరాల తయారీ రంగం ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి ఎందుకు అక్కడ ఆ విధంగా ఏర్పాటు చేశారో తెలుసుకున్నారు. స్కేల్ ఆఫ్ ఎకానమీ ఉండే విధంగా అన్ని సంస్థలు ఒకే దగ్గర ఉండే విధంగా చేస్తే ప్రయోజనం ఉంటుందని చైనా వాళ్లు కేసీఆర్‌కు చెప్పారు. దీంతో హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత ఫార్మా పారిశ్రామిక వేత్తలతో కేసీఆర్ సమావేశమయ్యారు. వాళ్లు కూడా ఒకే చోట ఫార్మా కంపెనీలు పెట్టాలని కోరారు. దీంతో కేసీఆర్ ఎంతో ముందు చూపుతో వ్యవహరించారు. ముచ్చర్లలో ఫార్మా పార్క్ పెట్టి అక్కడ నివాసాలు రాకుండా, 50 ఏళ్ల పాటు ఎలాంటి సమస్య లేకుండా ఫార్మా సిటీని డిజైన్ చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. మూడు హెలికాప్టర్లలో పారిశ్రామిక వేత్తలను తీసుకెళ్లి ముచ్చర్లలో ఫార్మా సిటీకి ప్లాన్ చేశారు. దాదాపు 8 ఏళ్లు కష్టపడి 14 వేల ఎకరాలను మేము సేకరించాం. అప్పుడు ఇదే కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను రెచ్చగొట్టారు. ఫార్మా సిటీ వస్తే మీ ప్రాంతం కాలుష్యం అవుతుందని వాళ్లను రెచ్చగొట్టారు. కానీ ఈ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే తుగ్లక్ మాదిరిగా ఏం తెలుసుకోకుండా ఫార్మా సిటీ రద్దు అన్నారని కేటీఆర్ తెలిపారు.

# శ్రీవారి ఆలయంలో కైశిక ద్వాదశి వేడుకలు

**తిరుమల, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

కైశిక ద్వాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం కైశిక ద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా వేకువఝామున 4.30 నుంచి 5.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారని వివరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను బంగారువాకిలి చెంత వేంచేపు చేసి అర్చకులు పురాణ పఠనంతో కైశిక ద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీవారికి హుండీకి రూ. 3.81 కోట్లు ఆదాయం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. స్వామివారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని వివరించారు. నిన్న స్వామివారిని 61,446 మంది దర్శించుకోగా 21,374 తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 3.81 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు.



# అసెంబ్లీలో డీఎస్సీపై వివరాలు వెల్లడించిన మంత్రి లోకేశ్‌కుమార్

## ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానం

**అమరావతి, నవంబర్ 13 తెలుగు వెలుగు:**



ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రశ్నోత్తరాల్లో భాగంగా డీఎస్సీపై సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. తెలుగుదేశం ఆవిర్భావం తరువాత 11 డీఎస్సీలు వేశారని.. లక్షా 50 వేల మంది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. ఇందులో 9 డీఎస్సీలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేసినవే అని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకం మెగా డీఎస్సీ వేశారని.. దానిలో భాగంగా టెట్ తరువాత డీఎస్సీ వెయాలని నిర్ణయించామన్నారు. డీఎస్సీకి త్వరలోనే నోటిఫికేషన్ 16 వేల పైచిలుకు పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారు. నిరుద్యోగ యువత పోరాటం మూలంగానే 93 శాతం విజయాన్ని అందుకున్నామన్నారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోలో తొలి హామీ 20 లక్షల ఉద్యోగాలు అని.. దానికి ఉన్న మంత్రి వర్గ ఉపసంఘంకు తనను ఛైర్మన్‌గా సీఎం చంద్రబాబు నాయుడు నియమించారని తెలిపారు. డీఎస్సీ పై గతంలో ఎన్ని కేసులు పడ్డాయో వాటిని స్టడీ చేయమని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. అధికారులు తగినంత సమయం కావాలని అడిగారన్నారు. ఇప్పుడు ఇచ్చే నోటిఫికేషన్ పకడ్బందీగా వేయాలని వారికి చెప్పామని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన పెండింగ్ ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ వచ్చే ఏడాది భర్తీచేస్తామని ప్రశ్నోత్తరాలు సందర్భంగా మంత్రి లోకేస్ సమాధానం ఇచ్చారు. ప్రశ్నోత్తరాల అనంతరం శాసనసభలో బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైంది. ఎమ్మెల్యే కూన రవి కుమార్ చర్చను మొదలుపెట్టారు. 2014లో కేంద్రంలో ఉన్న ప్రభుత్వం అప్రజాస్వామికంగా రాష్ట్రాన్ని విభజించారన్నారు. గత ప్రభుత్వం విధ్వంసంతో పాలనను ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్రాన్ని దెబ్బతీసి అన్ని వ్యవస్థలను నాశనం చేశారన్నారు. 2019-24 మధ్య కాలంలోని జగన్ ప్రభుత్వం కంటే బ్రిటిష్ ప్రభుత్వమే మేలంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్ వచ్చాక విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారని.. అలాగే నీటిపారుదల రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టును నిలిపేశారని... అమరావతిని కూడా నిలిపేశారని మండిపడ్డారు. ఏజెన్సీలు మార్చడం వల్ల డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందనని కూన రవి కుమార్ పేర్కొన్నారు.

# రోడ్డుపై బైఠాయించిన రైతులు

## సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**మహబూబ్‌నగర్, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

ధాన్యం కొనుగోళ్లలో రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోపన్‌పల్లి గ్రామంలో నేటికీ వడ్లు కొనుగోలు ప్రారంభించలేదంటూ ఆగ్రహించిన రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎంతో కష్టపడి పంటలు పండిస్తే ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కల్లాల్లోనే ధాన్యం మొలకెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ట్రాక్టర్‌కి కట్టి ఊరేగించిన అనంతరం దహనం చేశారు.

# భూముల ట్యాంపరింగ్‌పై ఫిర్యాదు

## విచారణకు ఆదేశించిన హోంమంత్రి అనిత

**అమరావతి,నవంబర్13తెలుగు వెలుగు:**


విజయనగరం జేసీగా పని చేసిన కిశోర్ కుమార్ అప్పనంగా అక్రమంగా భూములు కట్టబెట్టిన వైనంపై హోంమంత్రి, ఆ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనిత తక్షణ చర్యలకు ఆదేశించారు గత ప్రభుత్వ హయాంలో విజయనగరం జిల్లాలో జాయింట్ కలెక్టర్ కిశోర్ కుమార్ నేతృత్వంలో విలువైన ప్రభుత్వ భూముల ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలపై హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులను పట్టించుకోకుండా ఇష్టానుసారం భూములను రాసిచ్చిన ఉదంతాలపై విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం, భోగాపురం, కొత్తవలస, బొబ్బిలి, పార్వతీపురం, దత్తిరాజేరు, జామి మండలాల్లో భూములకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘించినట్లు ఫిర్యాదులు అందినట్లు మంత్రి పేర్కొన్నారు.



# ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు

## అధికారికంగా ప్రకటించిన చంద్రబాబునాయుడు

**తిరుమల, నవంబర్ 13 తెలుగు వెలుగు:**



ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఖరారయ్యారు. ఈ నిర్ణయాన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. డిప్యూటీ స్పీకర్ పదవికి ఇవాళ నోటిఫికేషన్ విడుదల కానుంది. దీంతో బుధవారం ఆయన నామినేషన్ వేయనున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్‌గా రఘురామ రాజు ఎంపిక లాంఛనప్రాయంగానే జరగనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో ఎన్డీయే కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. వైసీపీకి కేవలం 11 మంది ఎమ్మెల్యే ఉండటం.. పైగా వారు శాసన సభకు దూరంగా ఉండటంతో ఏకగ్రీవంగానే రఘురామ ఎన్నిక కానున్నారు. బీజేపీలో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన రఘురామ కృష్ణరాజు 2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరారు. నరసాపురం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. కానీ కొంతకాలానికే జగన్‌పై ఆయన విమర్శలు చేస్తూ రెబల్‌గా మారారు. ఈ క్రమంలో గత ఎన్నికల ముందు రఘురామ టీడీపీలో చేరారు. ఉండి నుంచి ఎమ్మెల్యేగా పోటీ గెలిచారు.

# కాంగ్రెస్ కుంభకోణాలను బయటపెట్టడానికికే ఢిల్లీకి వెళ్లా

## కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు మొదలైంది

## రైతుల సమస్య కూడా పరిష్కరించని సంస్కారం కాంగ్రెస్‌ది

## 9 నెలలుగా రైతులు ఆందోళన చేస్తున్నా సీఎంకు కలిసే తీరిక లేదా..?

## తెలంగాణ భవన్ ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

నేను ఢిల్లీకి వెళ్లింది అనుముల కుటుంబ కుంభకోణాలు బయటపెట్టేందుకు వెళ్లానని, మళ్లీ కూడా కుంభకోణాలను బయటపెడుతూనే ఉంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు, పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ అంశం, రాష్ట్రంలో భూసేకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న దురాగతాలపై తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఢిల్లీకి వెళితే బీజేపీతో కాళ్ల బేరానికి వెళ్లినట్లా..? మరీ బీజేపీకే చెందిన గవర్నర్‌ను రేవంత్ రెడ్డి కలిస్తే అది కాళ్ల బేరానికి వెళ్లినట్లు కాదా..? అదానీ కాళ్లు పట్టుకొని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన మీద ఈడీ కేసు కాకుండా చూసుకున్నాడా..? లేదా..? చెప్పండి. నేను మలేషియా వెళ్లకుండానే వెళ్లినట్లు మీడియా వాళ్లు ఎలా రాస్తారు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ తుగ్లక్ ప్రభుత్వం నిర్ణయం కారణంగా అధికారులు బలి అవుతున్నారు. ప్రభుత్వం కుట్రలో అధికారులు బలి కావద్దని కోరుతున్నా. కొడంగల్‌లో రైతులతో భూసేకరణ పంచాయితీ వచ్చినప్పుడు పిలిచి మాట్లాడని కుసంస్కార ప్రభుత్వం ఇది. మా ప్రభుత్వంలో కూడా భూ సేకరణ సమస్యలు వస్తే రైతులను మెప్పించి ఒప్పించి, వాళ్ల కడుపులో తల పెట్టి మేము మంచి పరిహారం ఇచ్చాం. మల్లన్న సాగర్ వంటి ప్రాజెక్టును పూర్తి చేశాం. కానీ ఈ ముఖ్యమంత్రికి 9 నెలలుగా కొడంగల్‌లో ఆందోళన చేస్తున్న రైతులను కలిసే సమయం లేదని కేటీఆర్ మండిపడ్డారు. కలెక్టరే స్వయంగా దాడి జరగలేదని చెబుతున్నాడు. ఐజీ మాత్రం దాడి జరిగిందంటున్నారు. కానీ ఇది ఇంటలిజెన్స్ వైఫల్యం. దాడి జరుగుతున్న సమయంలో సెక్యూరిటీ ఏదీ? ఉద్దేశ పూర్వకంగా గొడవ సృష్టించి రైతులు భూసేకరణకు సహకరించటం లేదని భూములను గుంజుకునే కుట్ర చేస్తున్నారు. ముఖ్యమంత్రికి రియల్ ఎస్టేట్ ఫార్ములా, బ్యాగ్‌ల ఫార్ములా మాత్రమే తెలుసు. ఈయనకు ఈ రేస్ అంటే ఏంటో తెలుసా..? అని ప్రశ్నించారు. 11 నెలలుగా రోజుకో కుంభకోణం పేరుతో టైంపాస్ ప్రచారం చేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని మీడియా కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. మేము తప్పకుండా లగచర్ల రైతులకు అండగా ఉంటాం. ఆ ప్రాంతానికి మా పార్టీ నాయకులం వెళ్తాం. పీడిత, గిరిజన రైతులకు మేము కచ్చితంగా అండగా నిలబడతాం. లంబాడా హక్కుల సమితి వాళ్లను కూడా కలిసి వాళ్లతో పోరాటం చేస్తాం. భూ సేకరణ పేరుతో రేవంత్ రెడ్డి కుటుంబం చేస్తున్న దోపిడీ ప్రజల ముందు పెడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.



# సీనియర్ ఎన్టీఆర్ కంటే చంద్రబాబే గొప్ప నటుడు

## పదవి కోసం ఎంతటికైనా తెగిస్తాడు

## గతంలో ప్రభుత్వాన్ని కూల్చటానికి ఎన్నో కుట్రలు చేశాడు

**అమరావతి, నవంబర్ 13 తెలుగు వెలుగు:**



సీనియర్ ఎన్టీఆర్ కంటే చంద్రబాబే గొప్ప నటుడని, పదవి కోసం ఎంతటికైనా దిగజారుతాడని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జగన్ ప్రభుత్వం ఫెయిల్ కావాలని ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందు నుంచే అంతర్జాతీయ అంశంగా వైసీపీ పాలనపై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ విషయంలో ఎన్టీఆర్ నటన కంటే చంద్రబాబు నటన మామూలుగా లేదని విమర్శించారు. తాడేపల్లి నివాసం నుంచి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ డ్రామా బడ్జెట్ అని వ్యాఖ్యనించారు. కూటమి ప్రభుత్వం మోసాలు, అబద్ధాలు బయటకు వస్తాయనే ఇంతకాలం బడ్జెట్ పెట్టలేదని విమర్శించారు. అంతేకాకుండా ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, గవర్నర్ ప్రసంగంలోనూ అబద్ధాలు చెప్పించారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ పాలనపై చంద్రబాబు ఆర్గనైజ్డ్ క్రిమినల్స్‌లా దుష్ప్రచారం చేశారని విమర్శించారు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్లని, రూ. 12 లక్షల కోట్లని, రూ. 14 లక్షల కోట్లు అప్పులంటూ తప్పుడు ప్రచారం చేశారని దుయ్యబట్టారు. చివరకు రూ. 6 లక్షల 46 వేల కోట్లు చేసిందని బడ్జెట్‌లో పొందుపరచారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 3.13 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసిందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థనూ వైసీపీ హయాంలో సక్రమంగా నిర్వహించామని వెల్లడించారు. చంద్రబాబు హయాంలో అప్పులు 19శాతం పెరిగితే మా హయాంలో 15శాతం అప్పులు పెరిగాయని వివరించారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించినందుకు మాకు అవార్డు ఇవ్వాలని, రెండు సంవత్సరాలు కోవిడ్ ఉన్నప్పటికీ చంద్రబాబు కన్న బెటర్ పాలన అందించామని పేర్కొన్నారు. 2014-19 వరకు చంద్రబాబు పాలనలో 42,183 కోట్లు బకాయి పెట్టిపోగా వైసీపీ వాటిని చెల్లించిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని వైఎస్ జగన్ ఆరోపించారు.

# అనుచిత పోస్టులు పెట్టిస్తున్న లోకేశ్‌పై చర్యలు తీసుకోరా..?

## వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు

**అమరావతి, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

వైసీపీ నాయకులపై అనుచిత పోస్టులు పెట్టిస్తున్న మంత్రి లోకేష్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. గుంటూరు జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాది క్రితం టీడీపీ చేసిన ఫిర్యాదుపై ఇప్పుడు అరెస్టులు చేయడం దారుణమని అన్నారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ కుటుంబ సభ్యులపై , నాయకులపై అసభ్యకరంగా పోస్టులు పెట్టారని ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. మీకో న్యాయం. మాకో న్యాయమా అంటూ నిలదీశారు. తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నాయని, ఎప్పటికైనా తప్పుడుకేసులు కోర్టులో రుజువు కావని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పులు మీద తప్పుడు చేస్తున్నారని విమర్శించారు. నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాల్సిన పోలీసులు నలిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులపై మీద కేసులు నమోదు చేయకపోతే ప్రభుత్వం నుంచి ఒతిళ్లకు గురవుతున్నారని, మరోవైపు వైసీపీ రానున్న సమయంలో అధికారంలో వస్తే తమ పరిస్థితి ఏమిటని భయపడుతున్నారని అంబటి వెల్లడించారు. వైసీపీ సోషల్ మీడియాను అణిచివేసి టీడీపీకి ఉన్న సోషల్ మీడియాను రైజ్ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.



# ప్రజా సంక్షేమానికి ఎన్డీఏ కట్టుబడి ఉంది

## వైద్యశాలకు శంకుస్థాపన చేసిన ప్రధాని మోదీ

**పాట్నా, నవంబర్ 13 తెలుగు వెలుగు:**

ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ బీహార్‌లోని దర్భంగాలో ఎయిమ్స్ వైద్యశాలకు శంకుస్థాపన చేశారు. సుమారు 12 వేల కోట్ల ఖరీదైన ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ప్రజల సంక్షేమానికి ఎన్డీఏ సర్కారు కట్టుబడి ఉన్నట్లు ఆయన చెప్పారు. దర్భంగా ఎయిమ్స్ వల్ల స్థానిక ప్రజల ఆరోగ్య విషయాల్లో పెను మార్పు రానున్నట్లు ఆయన వెల్లడించారు. పొరుగు దేశమైన నేపాల్ నుంచి కూడా వైద్య చికిత్సకు జనం రానున్నట్లు ఆయన తెలిపారు. బీహార్‌లో ఎంతో అభివృద్ధి జరుగుతోందని ప్రధాని అన్నారు. గత ప్రభుత్వాలు బీహార్ ప్రజలు ఆరోగ్యం గురించి ఆలోచించలేదని, ఆరోగ్య మౌళికసదుపాయాల్ని కల్పించలేకపోయినట్లు చెప్పారు. గతంలో ప్రభుత్వాలు తప్పుడు వాగ్దానాలు చేశాయని, కానీ నితీశ్ కుమార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిస్థితి మెరుగైందన్నారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారి కోసం దేశవ్యాప్తంగా 1.5 లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ప్రధాని మోదీ తెలిపారు. తమ ప్రభుత్వం దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను కల్పించిందని, మరో 75వేల మెడికల్ సీట్లను సృష్టించనున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. నితీశ్ కుమార్ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని, రాష్ట్రంలో ఉన్న జంగిల్ రాజ్‌ను తొలగించినట్లు ఆయన తెలిపారు. వరద సమస్యలను దూరం చేసేందుకు బీహార్‌లో ఎన్డీఏ సర్కారు సుమారు 11 వేల కోట్ల ప్రాజెక్టులను అమలు చేస్తోందన్నారు.



# కుంచించుకుపోయిన బతుకమ్మకుంట

## వ్యర్థాలతో నింపి ఆక్రమించినట్లు గుర్తింపు

## కూల్చివేతలు ఉండవన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్,నవంబర్13తెలుగు వెలుగు:**



నగరంలోని బతుమ్మకుంట కుంచించుకుపోయింది. వ్యర్థాలతో నింపి ఆక్రమించినట్లు గుర్తించారు. అయితే ఇక్కడి నిర్మానాల జోలికి వెళ్లరాదని హైడ్రా నిర్ణయించింది. అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దాని పునరుద్ధరణపై స్థానికులతో మాట్లాడారు. నిర్మాణ వ్యర్థాలు పోసి ఆక్రమించడంతో 16 ఎకరాలు ఉన్న బతుకమ్మ కుంట 5.15 ఎకరాలకు కుచించుకుపోయిందని, స్థానికుల విజ్ఞప్తితో చెరువు పునరుద్ధరణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. నివాసాలు, నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లదంటూ స్థానికులకు రంగనాథ్ భరోసానిచ్చారు. హైడ్రా కమిషనర్ రాకతో బతుకమ్మ కుంట పరిసరాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు భద్రత మధ్య రంగనాథ్ బతుకమ్మ కుంటను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'బతుకమ్మ కుంటలో కూల్చివేతలు ఉండవు. కుంటను పునరుద్ధరిస్తాం. కూల్చివేతల చేపడతామనే అపోహ స్థానికుల్లో ఉంది. దాన్ని తొలగించేందుకే బతుకమ్మకుంటకు వచ్చాను. ప్రస్తుతమున్న ఐదు ఎకరాల విస్తీర్ణంలోనే పునరుద్ధరణ చేస్తాం. చెరువులోకి వరద నీరు వచ్చే మార్గాలపై అధికారులతో చర్చిస్తాం. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉంది. ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు వెళ్తూనే ఉంటాయని రంగనాథ్ తెలిపారు.

# గ్రామ వార్డు మహిళా కార్యదర్శులపై అసెంబ్లీలో చర్చ

## గతంలో నిబంధనలకు విరుద్ధంగా పోలీసు డ్యూటీ

## ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన హోంమంత్రి అనిత

**అమరావతి,నవంబర్13తెలుగు వెలుగు:**

రెండో రోజు ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో సభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు మహిళా కార్యదర్శులపై అసెంబ్లీలో చర్చ జరిగింది. మహిళా కార్యదర్శులు విధి నిర్వహణలో స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు. వారికి జాబ్ చార్ట్‌పై స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య, మాధవి రెడ్డి కోరారు. ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు హోంమంత్రి వంగలపూడి అనిత సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన అనాలోచిత చర్య వల్ల ఈ పరిస్థితి వచ్చిందన్నారు. గ్రామ మహిళా కార్యదర్శులకు పోలీస్ డ్రెస్ ఇవ్వాలని వైసీపీ వాళ్ళు చూశారని తెలిపారు. ఎన్‌బీడబ్ల్యూలను ఇంప్లిమెంట్ చేయాలని మహిళా కార్యదర్శులను పంపారన్నారు. వీళ్ళకు నిబంధనలకు విరుద్ధంగా అన్ని రకాల పోలీస్ డ్యూటీలు ఇచ్చారని.. దీనిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హోంమంత్రి అనిత సమాధానం ఇచ్చారు. అంతకు ముందుకు ప్రశ్నత్తరాల్లో భాగంగా చింతలపూడి ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్ట్ పురోగతిపై ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రశ్నించారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టిందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల ఆరు సంవత్సరాలకు ముందు పెట్టిన మోటార్లు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. వీటిని వినియోగానికి తేవడానికి రూ.2000 కోట్లు ఖర్చు చేస్తే సాధ్యమవుతోందని వెల్లడించారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిస్తూ.. నాలుగు జిల్లాలకు సాగు తాగు నీరు అందించేందుకు చింతలపూడి ఎత్తిపోతలను ప్రారంభించారని తెలిపారు. తెలుగుదేశం హయాంలో రూ.3038 కోట్లు ఖర్చు చేసి 40 శాతం పనులు పూర్తిచేశారన్నారు. అయితే 2019-24లో కేవలం రూ.760 కోట్లు ఖర్చు చేసి కేవలం 5 శాతం పనులను మాత్రమే పూర్తయ్యాయన్నారు. చింతలపూడి ఎత్తిపోతల ఆలస్యానికి గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ప్రస్తుతం సభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి.



# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారులపాలు

మొదటి పేజీ తరువాయి

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గతేడాది నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను అడుగుతున్నాను ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదా? రైతుల వడ్ల లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్ల కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, రూ. 200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో రూ. 50 కోట్లు మాత్రమే చెల్లించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని హరీశ్‌రావు తెలిపారు. వడ్లకు మద్దతుధర వస్తలేదని రైతులు మిర్యాలగూడలో రాస్తారోకో చేసిన పరిస్థితి. కొన్న వడ్లకు కూడా విపరీతంగా తరుగు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నిన్న జగిత్యాల జిల్లా పర్యటనలో అక్కడి రైతులని అడిగితే ఒక కిలో సన్నవడ్లు కూడా కొనలేదని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో కూడా ఒక కిలో సన్న వడ్లను కొనలేదు. సన్న వడ్లను కొనే వ్యవస్థ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# బాలికపై సర్పంచ్ అత్యాచారం

**అమరావతి, నవంబర్ 13 తెలుగు వెలుగు:**


ఏపీలోని కర్నూలు జిల్లాలో దారుణం జరిగింది. 8వ తరగతి చదువుతున్న బాలికపై గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్‌తోపాటు మరో ఇద్దరు అత్యాచారానికి ఒడిగట్టారు. జిల్లాలోని కోసిగి మండలం కడదొడ్డిలో ఇంట్లో నిద్రిస్తున్న బాలికపై సర్పంచ్ హుసేనితో పాటు మరో ఇద్దరు అత్యాచార యత్నం చేశారు. బాలిక, ఆమె తాత కేకలు వేయడంతో ఆ ముగ్గురు అక్కడి నుంచి పారిపోయారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు సర్పంచ్, మరో ఇద్దరు నిందితులపై పోక్సో కేసు నమోదు చేశారు. నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు.



# సోషల్ మీడియా సైకోలపై చర్య తీసుకోవాల్సిందే

## పోలీసులను కోరిన వైఎస్ సునీతా రెడ్డి

**కడప,నవంబర్13తెలుగు వెలుగు:**



గత ప్రభుత్వ హయాంలో తమను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో తీవ్ర అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై పోలీస్ కేసు నమోదు చేయాలని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత నిర్ణయించుకున్నారు. ఆ క్రమంలో బుధవారం ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల్లో పోలీస్‌స్టేషన్‌కు ఆమె చేరుకున్నారు. వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి పీఏ వర్రా రవీందర్ రెడ్డితోపాటు పలువురిపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసారు. సోషల్ మీడియాలో వర్రా రవీందర్ రెడ్డి.. తనపై పెట్టిన పోస్టులపై గతంలోనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సునీతరెడ్డి ఫిర్యాదు చేసింది. మరోవైపు వర్రా రవీందర్ రెడ్డిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసుల విచారణలో అతడు కీలక విషయాలను బహిర్గతం చేశాడు. వైఎస్ సునీత, వైఎస్ షర్మిల, వైఎస్ విజయలక్ష్మిలపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి ద్వారా తనకు అందిన కంటెంట్‌నే తాను పోస్టు చేసినట్లు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపారు. ఈ నేపథ్యంలో పులివెందుల పోలీసులకు ఫిర్యాదు చేయాలని వైఎస్ సునీత నిర్ణయించారు. గత ప్రభుత్వ హయాంలో వైసీపీ సోషల్ మీడియా వేదికగా సైకోలు రెచ్చిపోయారు. దీంతో వారిపై గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు సైతం నమోదు అయ్యాయి. కానీ ఎవరిని పోలీసులు అరెస్ట్ అయితే చేయలేదు. అయితే చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం వైసీపీ సోషల్ మీడియాలో అభ్యంతర పోస్టులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా వైసీపీ సోషల్ మీడియాలో కీలకంగా వ్యవహరించిన పలువురిని ఇప్పటికే అరెస్ట్ చేసింది. వారిలో వర్రా రవీందర్ రెడ్డితోపాటు ఇంటూరి రవికిరణ్ ఉన్నారు. ఇక సజ్జల భార్గవ రెడ్డితోపాటు పలువురి కోసం ఇప్పటికే ఏపీ పోలీసులు లుక్ అవుట్ పోలీసులు నోటీసులు జారీ చేసారు.

# హోటళ్లలో మేయర్ ఆకస్మిక తనిఖీలు

## కుళ్లిన మాంసం వాడుతున్న మొఘల్ రెస్టారెంట్

## మేయర్ ఆదేశాలతో రెస్టారెంట్‌ను క్లోజ్ చేసిన అధికారులు

**హైదరాబాద్,నవంబర్13తెలుగు వెలుగు:**



హైదరాబాద్‌లో పలు హోటళ్లను మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీలు చేశారు. కుళ్లిన మాంసాన్ని గుర్తించి హోటల్ యజమానులకు చీవాట్లు పెట్టారు. ఖైరతాబాద్, లక్డీకపూల్ ఏరియాలోని హోటల్స్, రెస్టారెంట్లు, కిచెన్లలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఖైరతాబాద్‌లోని మొఘల్ రెస్టారెంట్లో ఆహార పదార్థాల తయారీనీ తనిఖీ చేసిన మేయర్.. కిచెన్ పూర్తిగా అపరిశుభ్రంగా ఉండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ పక్కనే వంట చేస్తుండటం గమనించిన మేయర్.. రెస్టారెంట్ ఓనర్‌పై సీరియస్ అయ్యారు. కుళ్లిపోయిన నాన్ వెజ్ వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు.. మేయర్ ఆదేశాల మేరకు మొఘల్ రెస్టారెంట్‌ను క్లోజ్ చేశారు. రెస్టారెంట్‌ను సీజ్ చేసిన అధికారులు కిచెన్‌లో ఫుడ్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపారు. కల్తీ ఆహార పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా మేయర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.

## కేసీఆర్ ఫార్మాసిటీపై ముందు చూపుతో

# వ్యవహరించారు

మొదటి పేజీ తరువాయి


రెడ్డి ల్యాబ్ ఓనర్ సహా చాలా మంది ఐడీపీఎల్ నుంచి వచ్చారు. 40 శాతం భారత దేశంలో బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి హైదరాబాద్‌లోనే జరుగుతుందని గర్వంగా చెబుతున్నా. కరోనా సమయంలో పారాసిటామల్ టాబ్లెట్స్ కావాలని అమెరికా అధ్యక్షుడు కూడా అడిగారని కేటీఆర్ గుర్తు చేశారు. హైదరాబాద్ ఫార్మా స్యూటికల్ రంగంలో లీడర్‌గా తయారైంది. దాన్ని మరింత పెంచాలని కేసీఆర్ నిర్ణయించారు. అదే విధంగా తెలంగాణను ఫార్మా రంగంలో రారాజు చేసేందుకు కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ఫార్మాసిటీ ప్లాన్ చేశారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే మనం పంచాయితీలు పెట్టుకోకుండా తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాలని కేసీఆర్ మాకు చెప్పారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలోనే చైనాలో జరిగిన వరల్డ్ ఎకానమీ ఫోరమ్ సమావేశానికి కేసీఆర్ వెళ్లారు. చైనా ప్రపంచానికి తయారీ రంగంలో లీడర్ ఎట్ల అయిందని కేసీఆర్ రెండు రోజులు అక్కడే ఉండి పరిశీలించారు. ఒకే చోట 70 వేల ఎకరాల తయారీ రంగం ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి ఎందుకు అక్కడ ఆ విధంగా ఏర్పాటు చేశారో తెలుసుకున్నారు. స్కేల్ ఆఫ్ ఎకానమీ ఉండే విధంగా అన్ని సంస్థలు ఒకే దగ్గర ఉండే విధంగా చేస్తే ప్రయోజనం ఉంటుందని చైనా వాళ్లు కేసీఆర్‌కు చెప్పారు. దీంతో హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత ఫార్మా పారిశ్రామిక వేత్తలతో కేసీఆర్ సమావేశమయ్యారు. వాళ్లు కూడా ఒకే చోట ఫార్మా కంపెనీలు పెట్టాలని కోరారు. దీంతో కేసీఆర్ ఎంతో ముందు చూపుతో వ్యవహరించారు. ముచ్చర్లలో ఫార్మా పార్క్ పెట్టి అక్కడ నివాసాలు రాకుండా, 50 ఏళ్ల పాటు ఎలాంటి సమస్య లేకుండా ఫార్మా సిటీని డిజైన్ చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. మూడు హెలికాప్టర్లలో పారిశ్రామిక వేత్తలను తీసుకెళ్లి ముచ్చర్లలో ఫార్మా సిటీకి ప్లాన్ చేశారు. దాదాపు 8 ఏళ్లు కష్టపడి 14 వేల ఎకరాలను మేము సేకరించాం. అప్పుడు ఇదే కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను రెచ్చగొట్టారు. ఫార్మా సిటీ వస్తే మీ ప్రాంతం కాలుష్యం అవుతుందని వాళ్లను రెచ్చగొట్టారు. కానీ ఈ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే తుగ్లక్ మాదిరిగా ఏం తెలుసుకోకుండా ఫార్మా సిటీ రద్దు అన్నారని కేటీఆర్ తెలిపారు.

# కాళోజీకకి సిఎం రేవంత్ నివాళి

## అసెంబ్లీలో నివాళి అర్పించిన విప్ నాయక్

**హైదరాబాద్,నవంబర్13తెలుగు వెలుగు:**

కాళోజి నారాయణరావు వర్ధంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో కాళోజి నారాయణరావు చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాళోజీని స్మరించుకున్నారు. ఇదిలావుంటే అసెంబ్లీలో కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు కాళోజి నారాయణ రావు అన్నారు. తెలంగాణ వాడుక భాషలో రచనలు చేసి సాహిత్య రంగంలో విశేష కృషి చేశారన్నారు. తెలంగాణ భాషను, యాసను ఆదరించాలని చెప్పిన ఆయన కవితలు ఇప్పుడు మనకు ఆదర్శంగా మారాయన్నారు. పుట్టుక నీది, చావు నీది బ్రతుకంతా దేశానిదని చెప్పిన గొప్ప మహనీయుడు కాళోజి గారు అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ తెలిపారు.



# పెద్దపల్లి జిల్లాలో పట్టాలు తప్పిన గూడ్స్

## కొనసాగుతున్న పునరుద్ధరణ పనులు

## పలు రైళ్లను రద్దు చేసిన దక్షిణమధ్య రైల్వే

**పెద్దపల్లి,నవంబర్13తెలుగు వెలుగు:**

జిల్లాలో గూడ్సు రైలు పట్టాలు తప్పడంతో పలు రైళ్లు రద్దయ్యాయి. పెద్దపల్లి-రామగుండం మధ్య రాఘవాపూర్ వద్ద మంగళవారం రాత్రి గూడ్సు రైలు బోల్తాపడింది. ఐరన్ కాయిల్స్‌తో వెళ్తున్న రైలు ఓవర్‌లోడ్‌లో 11 వ్యాగన్లు బోల్తా పడ్డాయి. వేగంగా వెళ్తున్న రైలు బోగీల మధ్య ఉన్న లింక్‌లు తెగిపోవడంతోపాటు ఒకదానిపై మరో బోగి పడి మూడు ట్రాక్‌లు దెబ్బతిన్నాయి. రాత్రి నుంచి ఘటనాస్థలిలో పునరుద్ధరణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటన కారణంగా ఢిల్లీ, చెన్నై మార్గంలో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దక్షిణ మధ్య రైల్వే 39 రైళ్లు రద్దు చేయడంతో పాటు 7 రైళ్లను పాక్షికంగా రద్దు చేసింది. 53 రైళ్లను దారి మళ్లించారు. 7 రైళ్లను రీ షెడ్యూల్ చేశారు. నర్సాపూర్-సికింద్రాబాద్, సికింద్రాబాద్-నాగ్‌పూర్, హైదరాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్, సికింద్రాబాద్- కాగజ్‌నగర్, కాజీపేట-సిర్పూర్ టౌన్, సిర్పూర్ టౌన్-కరీంనగర్, కరీంనగర్-బోధన్, సిర్పూర్ టౌన్- భద్రాచలం రోడ్, భద్రాచలం రోడ్-బల్లార్షా, బల్లార్షా-కాజీపేట, యశ్వంత్‌పూర్-ముజఫర్‌పూర్, కాచిగూడ-నాగర్‌సోల్, కాచిగూడ-కరీంనగర్, సికింద్రాబాద్-రామేశ్వరం, సికింద్రాబాద్-తిరుపతి, ఆదిలాబాద్-పర్లి, అకోలా-పూర్ణ, ఆదిలాబాద్-నాందేడ్, నిజామాబాద్-కాచిగూడ, గుంతకల్లు-బోధన్ రైళ్లను రద్దు చేశారు. రాఘవపూర్ సమీపంలో యుద్ధ ప్రాతిపదికన రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి. ట్రాక్‌పై బోల్తాపడిన గూడ్స్ డబ్బాలను సిబ్బంది తొలగిస్తున్నారు. తెగిపడ్డ విద్యుత్తు తీగలను పునరుద్ధరిస్తున్నారు. కొత్త పట్టాలను ఘటనా స్థలికి తెప్పించి శరవేగంగా పట్టాలను అమర్చు తున్నారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690